ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888




Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -149 | పేజీలు - 8 | వెల - 03/- | మంగళవారం 2 సెప్టెంబర్ 2025


# అసెంబ్లీకి రండి... తేల్చుకుందాం

## : వైసీపీకి చంద్రబాబు ఓపెన్ ఛాలెంజ్





**రాజంపేట పర్యటనలో సీఎం చంద్రబాబు పెన్షన్ల పంపిణీ**

**దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొనాలని వైసీపీకి సవాల్**

**బాబాయ్ హత్య, కోడికత్తి డ్రామాలపై చర్చకు తాను సిద్ధమన్న సీఎం**

**అప్పులతో సంక్షేమం చేస్తే చిప్పే మిగులుతుందని పాత ప్రభుత్వంపై విమర్శ**

**రాయలసీమను రతనాల సీమగా మార్చి చూపిస్తానని హామీ**

**గత సర్కారులో అనర్హులకు పింఛన్లు ఇచ్చారని ఆరోపణ**

రాజంపేట **సెప్టెంబర్ 1 రిపబ్లిక్ న్యూస్**
ఎన్నికల ముందు 'సిద్ధం సిద్ధం' అని నినాదాలు చేసిన వారికి నేను సూటిగా సవాల్ విసురుతున్నాను. దమ్ముంటే అసెంబ్లీకి రండి.. ఎవరిది విధ్వంసమో, ఎవరిది అభివృద్ధో తేల్చుకుందాం" అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు వైసీపీకి బహిరంగ సవాల్ విసిరారు. రాజంపేట నియోజకవర్గంలోని బోయనపల్లిలో సోమవారం జరిగిన ప్రజావేదిక సభలో ఆయన ప్రసంగిస్తూ, గత ఐదేళ్ల పాలనపై చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని, వైసీపీ నేతలు సిద్ధమేనా అని ప్రశ్నించారు. ఈ సవాల్ ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. గత ప్రభుత్వ హయాంలో జరిగిన ప్రతి అంశంపైనా చర్చకు సిద్ధమని చంద్రబాబు స్పష్టం చేశారు. "బాబాయ్ హత్యపై చర్చిద్దాం రండి.
మిగతాది 2లో...

# భారత్, రష్యాలది బలమైన స్నేహం

**పరస్పర అవగాహనతో ముందుకు సాగుతున్నాం**

**షాంఘై వేదిక నుంచి ప్రధాని మోడీ**



న్యూఢిల్లీ, **సెప్టెంబర్ 1 రిపబ్లిక్ న్యూస్**
ఎప్పుడు కష్టకాలం ఎదురైనా భారత్,రష్యాలు పరస్పర స్నేహంతో ముందుకు సాగాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. తమబంధం ఇరుదేశాల ప్రజలకే కాకుండా.. ప్రపంచ శాంతి, స్థిరత్వం, సుసంపన్నతకు చాలా అవసరమన్నారు. ఇరుదేశాల మధ్య తరచూ జరుగుతున్న ఉన్నతస్థాయి భేటీలు తమ మధ్య ఉన్న ప్రత్యేక బంధాన్ని తెలియజేస్తున్నాయన్నారు. భారత్-రష్యా సంబంధాలు కొన్ని సూత్రాల ఆధారంగా బలంగా ఉన్నాయని అభివర్ణించారు. బహుముఖ సహకారంతో తాము ముందుకువెళుతున్నట్లు- పేర్కొన్నారు. తమ బంధం రాజకీయాలకు అతీతంగా చాలా విశ్వాసపూర్వక మైందని ప్రధాని అభివర్ణించారు. భారత్-రష్యా ద్వైపాక్షిక సదస్సు తింజాయన్‌లోని రిట్జ్ కార్లటోన్ హోటల్‌లో మొదలైంది. మిగతాది 2లో...

# షాంఘై సదస్సు వేళ స్వరం మార్చిన అమెరికా

**భారత్ అమెరికా సంబంధాలు మరింత బలోపేతం**

**అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో వెల్లడి**



న్యూఢిల్లీ, **సెప్టెంబర్ 1 రిపబ్లిక్ న్యూస్**
షాంఘై సహకార సదస్సు వేళ భౌగోళిక రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. ఇప్పటివరకు భారత్‌పై నోటికి వచ్చిన విమర్శలు చేసిన ట్రంప్ కార్యవర్గం మెల్లగా స్వరం మార్చింది. మోదీ-పుతిన్ ద్వైపాక్షిక భేటీకి కొన్ని నిమిషాల ముందు అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా భారత్-అమెరికా సంబంధాలను కొనియాడారు. వీటిని మరింత బలోపేతం చేయడానికి చర్యలు తీసుకొంటున్నట్లు- ప్రకటించారుమిగతాది 2లో...

# విజినరీ లీడర్ చంద్రబాబు నాయుడు

**పరిపాలనా దక్షత**

**ఆయనకున్న ప్రత్యేకత**

**చంద్రబాబు 30 ఏళ్ల సిఎం ప్రస్థానంపై**

**పవన్ అభినందనలు**



అమరావతి **సెప్టెంబర్ 1 రిపబ్లిక్ న్యూస్** పాలనాదక్షత, ముందుచూపు చంద్రబాబు ప్రత్యేకతలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.ఆయనకు విజన్ ఉందని, అందుకు అనుగుణంగా పనిచేస్తారని అన్నారు. భవిష్యత్తును ఊహించి ప్రణాళికాబద్ధంగా దూరదృష్టితో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన దార్శనికుడు ఏపీ సీఎం చంద్రబాబు అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. మిగతాది 2లో...

# త్వరలో హైడ్రోజన్ బాంబు పేలుస్తాం...



**మోదీ గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటారు: రాహుల్ గాంధీ**

**'ఓటర్ అధికార్ యాత్ర' ముగింపు సందర్భంగా రాహుల్ గాంధీ వ్యాఖ్యలు**

న్యూఢిల్లీ, **సెప్టెంబర్ 1 రిపబ్లిక్ న్యూస్**
ఓట్ల చోరీ విషయంలో ఇటీవల అణుబాంబు పేల్చామని, త్వరలో మరింత శక్తిమంతమైన హైడ్రోజన్ బాంబు పేలుస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆ తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటారని వ్యాఖ్యానించారు. 'ఓటర్ అధికార్ యాత్ర' ముగింపు సందర్భంగా పాట్నాలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ,మిగతాది 2లో...

# అన్నమయ్య... ఇక అంతేనయ్య!: షర్మిల



**గత వైసీపీ ప్రభుత్వం, ప్రస్తుత కూటమి సర్కారుపై షర్మిల ఫైర్**

**అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి ఐదేళ్లయినా పట్టించుకోలేదని విమర్శలు**

**జగన్ రూ.800 కోట్లతో, చంద్రబాబు రూ.340 కోట్లతో హామీలిచ్చి మోసం చేశారని ఆరోపణ**

# నాలుగేళ్ళ స్థానికత తప్పనిసరి



**స్థానికత అంశంపై**

**సుప్రీంకోర్టు సంచలన తీర్పు**

**9నుంచి 12 తరగతులు చదివితేనే లోకల్‌గా పరిగణింపు**

**సుప్రీం ధర్మాసనం తీర్పు వెలువరింపు**

న్యూఢిల్లీ, **సెప్టెంబర్ 1 రిపబ్లిక్ న్యూస్**
స్థానికత అంశంపై సుప్రీంకోర్ట్ సంచలన తీర్పునిచ్చింది. తెలంగాణలో వైద్య విద్య చదవాలనుకునే విద్యార్థులకు నాలుగేళ్ల స్థానికత తప్పనిసరి అని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది.
మిగతాది 2లో...

# బీఆర్ఎస్ నుంచి కవిత సస్పెండ్..?



హైదరాబాద్: **సెప్టెంబర్ 1 రిపబ్లిక్ న్యూస్**
ఎమ్మెల్సీ కవిత బీఆర్ఎస్ నేతలు హరీష్ రావు, సంతోష్ రావులపై చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర వ్యాప్తంగా దుమారం రేపుతున్న సంగతి తెలిసిందే. అయితే ఈ నేపథ్యంలో కవితపై బీఆర్ఎస్ ఎలాంటి చర్యలు తీసుకోబోతుంది అనేది ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే.. కవిత వ్యాఖ్యలకు బీఆర్ఎస్ కౌంటర్ ఇచ్చింది. బీఆర్ఎస్ సోషల్ మీడియాలో హరీష్ రావు ఆరడుగుల బుల్లెట్ అంటూ ట్వీట్ చేసింది. దానితో పాటు బీఆర్ఎస్ మీడియా వాట్సాప్ గ్రూప్స్ నుంచి కవిత పీఆర్వోను బీఆర్ఎస్ తొలగించింది.మిగతాది 2లో...

# రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం

**ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బీ సుదర్శన్‌రెడ్డి పరిచయ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి**

**53 ఏండ్లు రాజ్యాంగ స్ఫూర్తితో పనిచేశా : జస్టిస్ సుదర్శన్‌రెడ్డి**



హైదరాబాద్ **సెప్టెంబర్ 1 రిపబ్లిక్ న్యూస్**
రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం కోసం ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో జస్టిస్ బీ సుదర్శన్‌రెడ్డి విజయం కోసం పార్లమెంటు సభ్యులు ఆత్మప్రభోదానుసారం ఓట్లు వేయాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి కోరారు. దేశంలో రాజ్యాంగం, రిజర్వేషన్ల రద్దు కోసం బీజేపీ ప్రయత్నిస్తోందనీ, ఇండియా కూటమి దానికి భిన్నంగా రిజర్వేషన్ల పెంపు, రాజ్యాంగం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాడుతున్నదని తెలిపారు. ఈ విధానాల ప్రాతిపదికగానే ఉప రాష్ట్రపతి ఎన్నికలు జరుగుతున్నాయని చెప్పారు.మిగతాది 2లో...

రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



# అసెంబ్లీకి రండి... తేల్చుకుందాం

(మొదటి పేజి తరువాయి)

పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికల గురించి మాట్లాడుకుందాం. దళిత డ్రైవర్‌ను హత్య చేసి డోర్ డెలివరీ చేసిన ఘటనపై సమాధానం చెప్పాలి. కోడికత్తి డ్రామా, గులక రాయి డ్రామాలపై కూడా చర్చకు నేను సిద్ధం. వైసీపీ అడిగే ప్రతి ప్రశ్నకు సమాధానం చెప్పేందుకు నేను సిద్ధంగా ఉన్నాను, మరి చర్చించడానికి వైసీపీ సిద్ధమా?" అంటూ చంద్రబాబు తీవ్ర స్వరంతో నిలదీశారు. తనపై క్లైమోర్ మైన్లతో దాడి చేసినా చలించలేదని, తాను డ్రామాలు ఆడే వ్యక్తిని కాదని ఆయన అన్నారు.

**పెన్షన్ల పంపిణీలో అక్రమాలపై విమర్శలు**

అంతకుముందు, ముఖ్యమంత్రి నేరుగా బోయనపల్లి గ్రామంలోని యడవల్లి సుమిత్రమ్మ ఇంటికి వెళ్లి ఆమెకు పెన్షన్ అందించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెన్షన్ అనేది పేదలకు ఇచ్చే దానం కాదని, అది ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. "తెలుగు వారికి పెన్షన్లను పరిచయం చేసింది ఎన్టీఆర్. ఆయన రూ. 30తో ప్రారంభిస్తే, మేం ఇప్పుడు రూ. 4000 ఇస్తున్నాం. దివ్యాంగులకు 12 రెట్లు పెంచింది టీడీపీ ప్రభుత్వమే" అని గుర్తుచేశారు. అయితే, గత వైసీపీ ప్రభుత్వం అవయవాలన్నీ సక్రమంగా ఉన్న తమ పార్టీ కార్యకర్తలకు కూడా దివ్యాంగుల పెన్షన్ ఇచ్చిందని, ఇలాంటి అనర్హులను ప్రజలే నిలదీయాలని పిలుపునిచ్చారు. అర్హులైన పేదలకే ప్రభుత్వ సంపద అందాలని ఆయన అభిప్రాయపడ్డారు.

**సంపద సృష్టితోనే సంక్షేమం**

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై మాట్లాడుతూ, "అప్పు చేసి పప్పు కూడు తింటే చివరికి చిప్పే మిగులుతుంది. అప్పులు చేసి బాగుపడ్డ వారు ఎవరూ లేరు" అంటూ గత ప్రభుత్వ ఆర్థిక విధానాలను చంద్రబాబు తీవ్రంగా విమర్శించారు. ఆదాయాన్ని పెంచి, ఆ సంపదను పేదలకు సంక్షేమం రూపంలో అందించడమే తన విధానమని పునరుద్ఘాటించారు. "నేను ఐటీ, హైటెక్ సిటీ అంటే ఎగతాళి చేశారు. కానీ ఇవాళ ప్రపంచవ్యాప్తంగా తెలుగు వారు ఉన్నతస్థాయిలో ఉన్నారంటే అందుకు ఐటీనే కారణం. డ్వాక్రా సంఘాలు పెట్టి మహిళలను ఆర్థికంగా నిలబెట్టాం. మేం చేసిన మంచిని ప్రజలు గుర్తుంచుకోవాలి" అని ఆయన కోరారు.

**రాయలసీమకు రత్నాల హారం**

రాయలసీమ అభివృద్ధికి తన ప్రభుత్వం కట్టుబడి ఉందని చంద్రబాబు హామీ ఇచ్చారు. "రాయలసీమను రతనాల సీమగా మార్చడమే నా లక్ష్యం. సీమకు నీళ్లిచ్చిన ఘనత ఎన్టీఆర్‌ది. ఆయన స్ఫూర్తితో రాయలసీమలో కరవును శాశ్వతంగా దూరం చేస్తాం. నిన్ననే కుప్పానికి నీళ్లు తీసుకెళ్లాను, భవిష్యత్తులో రాజంపేట, కోడూరుకు కూడా సాగునీరు అందిస్తాం" అని భరోసా ఇచ్చారు. కరవు జిల్లా అయిన అనంతపురానికి కియా పరిశ్రమను తీసుకొచ్చి ఆ ప్రాంత రూపురేఖలు మార్చామని, అదే తరహాలో రాయలసీమకు పెద్ద ఎత్తున పెట్టుబడులు తీసుకొస్తామని తెలిపారు. ఆడబిడ్డల జోలికి వస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తన బలం, బలగం ప్రజలేనని, వారి సహకారంతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తానని చంద్రబాబు పేర్కొన్నారు.

# నాలుగేళ్ళ స్థానికత తప్పనిసరి

(మొదటి పేజి తరువాయి)

ఇదే అంశంపై రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవోను సమర్థించింది. గతంలో తెలంగాణ హైకోర్టు సింగిల్ జడ్జి, డివిజన్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులు పక్కన పెడుతూ సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు వెలువరించింది. 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు తెలంగాణలో చదవాల్సిందేనన్న నిబంధనను అత్యున్నత న్యాయస్థానం సమర్థించింది. తెలంగాణలో వరుసగా 9 ,10, 11,12 తరగతులు చదువితేనే లోకల్ అంటూ స్పష్టం చేసింది. అయితే ఈ రూల్స్ లో ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మాత్రం మినహాయింపు ఉంటు-ందనే షరతు పెట్టింది సుప్రీం కోర్ట్. లోకల్ రిజర్వేషన్ అంశంపై తెలంగాణకు ఊరట కలిగించేలా సుప్రీంకోర్టు కీలక తీర్పునిచ్చింది. వరుసగా నాలుగేళు అంటే 9వ, 10వ, 11వ, 12వ తరగతులు తెలంగాణలో చదివితేనే స్థానికుడిగా పరిగణించాలని స్పష్టంచేసింది. అయితే, ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మాత్రం మినహాయింపు ఇచ్చింది. స్థానికత అంశంలో రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ నెంబర్ 33కి అత్యున్నత న్యాయస్థానం పూర్తి స్థాయి మద్దతు తెలిపింది. తెలంగాణలో స్థానిక రిజర్వేషన్ల అంశం ఎప్పటి నుంచో వివాదాస్పదంగా కొనసాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ 33 ప్రకారం ఇంటర్మీడియట్‌కు ముందు వరుసగా నాలుగేళ్లు చదివిన విద్యార్థులనే స్థానికులుగా పరిగణించాలని స్పష్టం చేసింది. కానీ, కొందరు విద్యార్థులు దీన్ని సవాల్ చేస్తూ కోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ప్రతి రాష్ట్రం తన స్థానిక రిజర్వేషన్ల కోసం తగిన నిబంధనలు రూపొందించుకునే అధికారం ఉందని సుప్రీంకోర్టులో తెలంగాణ రాష్ట్రం వాదనలు వినిపించింది. అయితే రాష్ట్ర విభజన తర్వాత తమ పిల్లలు మరో రాష్ట్రంలో చదవాల్సి వచ్చిందని అభ్యర్థుల తరపున వాదనలు వినిపించారు పిటిషనర్లు. అయితే ఇప్పటికే రాష్ట్రంలో లోకల్ కోటా పై జీవో 33 ను అమలు చేస్తున్నామని తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టుకు విన్నవించింది. అయితే ప్రభుత్వ ఉద్యోగులు తప్పని పరిస్థితుల్లో ఇతర రాష్ట్రాల్లో పని చేస్తున్నారని..దాంతో వాళ్ళ పిల్లలకు జీవో 33 నుంచి మినహాయింపు ఇస్తామని ప్రభుత్వం కోర్టుకు చెప్పింది. రాష్ట్రప్రభుత్వం చెప్పిన అంశాలను పరిగణలోకి తీసుకున్న సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ బి ఆర్ గవాయ్ ధర్మాసనం తీర్పు వెల్లడించింది. అయితే గతేడాది హైకోర్ట్ ఇచ్చిన తాత్కాలిక మినహాయింపుతో స్థానిక కోటా కింద ప్రయోజనం పొందిన విద్యార్థులు తమ ప్రయోజనాలను కొనసాగించవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇకపై ఎంబీబీఎస్, బీడీఎస్ యూజీ కోర్సులలో జీవో 33 ప్రకారమే స్థానిక కోటా రిజర్వేషన్లు అమలుకానున్నాయి. అయితే ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మాత్రమే జీవో 33 నుంచి మినహాయింపు ఇస్తామనడంపై ప్రైవేటు-ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము కూడా తప్పని పరిస్థితుల్లోనే రాష్ట్రాన్ని వదిలి ఇతర రాష్ట్రాల్లో ఉద్యోగాలు చేయాల్సి వస్తుందని తమ పిల్లల భవిష్యత్ గురించి ప్రభుత్వము కోర్టులు ఆలోచించాలని వేడుకుంటున్నారు.

# రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం

(మొదటి పేజి తరువాయి)

ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి పరిచయ కార్యక్రమం సోమవారం హైదరాబాద్‌లోని ఓ హొటల్‌లో జరిగింది. దీనికి సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు వాకిటి శ్రీహరి, గడ్డం వివేక్, జూపల్లి కృష్ణారావు, పొంగులేని శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ, కాంగ్రెస్ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమెల్సీలు సహా సీపీఐ జాతీయ నాయకులు నారాయణ, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ తదితరులు పాల్గొన్నారు.పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేశ్‌కుమార్ గౌడ్ సభకు అధ్యక్షత వహించారు. జాతీయ రాజకీయాల్లో తెలుగు నేల నుంచి నీలం సంజీవరెడ్డి, పి.వి నరసింహారావు, జైపాల్‌రెడ్డి, వెంకయ్య నాయుడు వివిధ దశలు, సందర్భాల్లో క్రియాశీల పాత్ర పోషించారని సీఎం చెప్పారు. ప్రస్తుతం జాతీయ రాజకీయాల్లో తెలుగువారి ఉనికి ప్రశ్నార్థకమైందన్నారు. దేశంలో అత్యధిక జనాభా మాట్లాడే రెండో భాషగా తెలుగు ఉందనీ, జాతీయ రాజకీయాల్లో కూడా తెలుగువారికి అంతటి గుర్తింపు ఉండాలని ఆకాంక్షించారు. తెలుగు వ్యక్తిని ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో బలపరిచి, జాతీయ స్థాయిలో తెలుగుజాతి గౌరవం పెరిగేలా చూడాలని తెలుగు రాష్ట్రాల్లోని రాజకీయ పార్టీల అధ్యక్షులు చంద్రబాబునాయుడు, వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, కే చంద్రశేఖర్‌రావు, పవన్‌కళ్యాణ్‌లను కోరారు. తెలుగు రాష్ట్రాల నుంచి 42 మంది లోక్‌సభ సభ్యులు, 18 మంది రాజ్యసభ సభ్యులు ఆత్మప్రభోదానుసారం ఓటు వేయాలని కోరారు. ఉప రాష్ట్రపతిగా ధన్‌కడ్ రాజీనామా తర్వాత దేశ పరిస్థితులను ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. 18 ఏండ్లకు వయోజన ఓటు హక్కుతో రాజీవ్‌గాంధీ ప్రజాస్వామ్యంలో అందరినీ భాగస్వామ్యం చేశారనీ, కానీ ఇప్పుడు ఓట్ల చోరీతో నెగ్గాలని బీజేపీ ప్రయత్నిస్తోందని విమర్శించారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి 53 ఏండ్లుగా రాజ్యాంగానికి లోబడి వివిధ హొదాల్లో పనిచేశారని వివరించారు. ప్రజస్వామ్య, రాజ్యాంగ హక్కులకు భంగం వాటిల్లుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో అంబేద్కర్ విధానాలపై సంపూర్ణ విశ్వాసం కలిగిన జస్టిస్ సుదర్శన్ రెడ్డి పెద్దల సభను నడిపిస్తే అది తెలుగువారికి గొప్ప గౌరవంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బీ సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్య, రాజ్యాంగ వ్యవస్థలు మసకబారుతున్న సమయంలో తన వంతు కర్తవ్యంగా గళమెత్తుతున్నానని తెలిపారు. 53 ఏండ్లుగా నిబద్ధతతో రాజ్యాంగ స్ఫూర్తితో పని చేశాననీ, తాను ఏ రాజకీయ పార్టీ సభ్యత్వం తీసుకోలేదని స్పష్టం చేశారు. ప్రతిపక్ష పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా ఉపరాష్ట్రపతి పదవికి పోటీపడుతున్నాననీ, తనకు ఓటు వేయాలని వ్యక్తిగతంగా పార్లమెంటు సభ్యులందర్నీ కోరతానని అన్నారు. ఎన్నికల ప్రక్రియ, ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతున్న క్లిష్ట పరిస్థితుల్లో రాజ్యాంగ రక్షణ అందరి బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులను ఉద్దేశించి జస్టిస్ సుదర్శన్ రెడ్డి రాసిన లేఖను సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్కమార్క, ఎంపీ మల్లురవి, పీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్ గౌడ్‌లు విడుదల చేశారు.

# ఆరోగ్యశ్రీ ప్రధాత .. అభివృద్ధి విధాత

*అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా పరిపాలన సాగించిన ప్రజల మనిషి ప్రగతి కోసమే బ్రతికాడు. నాయకులు ఎంత మంది వచ్చి వెళ్లినా వైయస్సార్ లేని లోటు ఎవ్వరూ తీర్చలేరు. ఆ మహనీయుని గుండె ఆగిన రోజు ఆ మరణ వార్త విని కొన్ని వందల గుండెలు ఆగాయి. భౌతికంగా ఆయన మన మధ్య లేకపోయినా... ఎప్పటికీ ప్రజల గుండెల్లో జీవించే ఉంటారు. ఉమ్మడి రాష్ట్రానికి సీఎంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి 5 సంవత్సరాల పై చిలుకు ముఖ్యమంత్రిగా ఉన్నారు.నేడు వైయస్సార్ 16 వ వర్ధంతి సందర్భంగా*

*"రిపబ్లిక్" ప్రత్యేక కథనం...*



**అనంతపురం ప్రతినిధి, సెప్టెంబర్ 1, (రిపబ్లిక్ న్యూస్):**

ఉమ్మడి రాష్ట్రంలో రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నుంచి మండుటెండలో 2003 ఏప్రిల్ 9న ప్రజాప్రస్థానం పాదయాత్ర ప్రారంభించారు. మండుటెండలో 1,475 కి.మీ. నడిచారు. పాదయాత్రతో కాంగ్రెస్ కు జీవం పోసి 2004లో ఇటు ఉమ్మడి రాష్ట్రంలో, అటు కేంద్రంలోనూ అధికారంలోకి తెచ్చారు. 2004 మే 14న సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన వేదికపై నుంచే వ్యవసాయానికి ఉచిత విద్యుత్ సరఫరా ఫైలుపై తొలి సంతకం చేసి రూ. 1,100 కోట్ల వ్యవసాయ విద్యుత్ బకాయిలను మాఫీ చేశారు. దాదాపు 35 లక్షలకు పైగా పంపు సెట్లకు ఉచిత విద్యుత్ ను అందించారు.

**పేద ప్రజలకు ఆరోగ్యశ్రీ వైద్యం**

ఉచితంగా కార్పొరేట్ వైద్యాన్ని అందించేలా ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టారు. 108, 104 స రవసులను ప్రారంభించారు. ఆయన తెచ్చిన ఫీజు రీయింబర్స్మెంట్ పథకంతో లక్షలాది పేద విద్యార్థులకు మేలు జరిగింది. జిల్లాకు ఒక విశ్వవిద్యాలయం.. తాడేపల్లిగూడెంలో ఉద్యాన వర్సిటీ.. తిరుపతిలో పశువైద్య కళాశాల, హైదరాబాద్ లో ఐఐటీని ఏర్పాటు చేశారు. బాసర, ఇడుపులపాయ, నూజివీడు వద్ద ట్రిపుల్ ఐటీలను నెలకొల్పారు. జలయజ్ఞం ద్వారా ఒకేసారి 86 ప్రాజెక్టుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఐదేళ్లలో 23.49 లక్షల ఎకరాలకు నీళ్లందించేలా 41 ప్రాజెక్టులను పూర్తి చేశారు. గంగవరం, కృష్ణపట్నం, కాకినాడ పోర్టులు నిర్మించారు. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని యుద్ధప్రాతిపదికన పూర్తి చేశారు.

# భారత్, రష్యాలది బలమైన స్నేహం

(మొదటి పేజి తరువాయి)

ఇక రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగియాలని మానవాళి కోరుకుంటోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇరుపక్షాలు ఈ దిశగా అడుగులు వేస్తాయని ఆశిస్తున్నట్లు- చెప్పారు. ఇటీవల జరిగిన శాంతి ప్రయత్నాలను స్వాగతిస్తున్నామన్నారు. డిసెంబర్‌లో జరగనున్న భారత్-రష్యా సదస్సుకు పుతిన్ రాక కోసం 140 కోట్ల మంది భారతీయులు ఎదురు చూస్తున్నారని ఈ సందర్భంగా ప్రధాని మోదీ చెప్పారు. ఇక ఈ భేటీలో పుతిన్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీని ఆప్తమిత్రుడిగా అభివర్ణించారు. భారత పీఎంతో భేటీ- కావడంపై ఆయన సంతోషం వ్యక్తంచేశారు. షాంఘై సహకార సదస్సు గ్లోబెల్ సౌత్, ఈస్ట్ దేశాలకు ఓ బలమైన వేదిక అని అభివర్ణించారు. రానున్న కాలంలో జరగనున్న భారత్-రష్యా ద్వైపాక్షిక సదస్సు తమ బహుముఖ బంధాన్ని మరింత బలోపేతం చేస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

# త్వరలో హైడ్రోజన్ బాంబు పేలుస్తాం...

(మొదటి పేజి తరువాయి)

రాజ్యాంగాన్ని దెబ్బతీస్తామంటే బీజేపీని అనుమతించేది లేదని అన్నారు. అందుకే ఈ యాత్రను నిర్వహించామని, ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వచ్చిందని అన్నారు.

మహారాష్ట్ర, కర్ణాటకలలో ఓట్ల చోరీ జరిగిందని ఆధారాలతో సహా నిరూపించామని వెల్లడించారు. ఓట్ల చోరీ అంటే హక్కుల చోరీ, ప్రజాస్వామ్య చోరీ, ఉపాధి చోరీ అని వ్యాఖ్యానించారు. ఈ వ్యవహారంలో త్వరలో హైడ్రోజన్ బాంబును పేల్చుతామని ఆయన అన్నారు.

# షాంఘై సదస్సు వేళ స్వరం మార్చిన అమెరికా

.(మొదటి పేజి తరువాయి)

భారత్-అమెరికా సంబంధాలు సరికొత్త శిఖరాలను అందుకొంటున్నాయి. 21వ శతాబ్ధంలోనే ఓ అర్థవంత మైన సమగ్ర బంధం. ఈ నెలలో మా మిత్రత్వాన్ని ముందుకు తీసుకెళ్లే అంశాలపై దృష్టిపెడుతున్నాం. వీటిల్లో సృజనాత్మకత, వ్యాపారం నుంచి రక్షణ, ద్వైపాక్షిక అంశాలు ఉండనున్నాయి. ఇరుదేశాల ప్రజల మధ్య నెలకొన్న స్నేహమే మా సహకారానికి పునాదులుగా నిలిచి మమ్మల్ని ముందుకు నడిపిస్తుంది. అంతేకాదు మా ఆర్థికబంధంలోని అద్భుతమైన అవకాశాలను మేము గుర్తించామని మార్కో రూబియో పేర్కొన్నారు. యురేషియాలోని కీలక శక్తులైన భారత్, చైనా, రష్యా ఒకే వేదికపై నిలిచిన వేళ మార్కో రూబియో వ్యాఖ్యలు వెలువడటం గమనార్హం. ఈ వ్యాఖ్యలకు కొన్ని గంటల ముందే ట్రంప్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో నోటికి వచ్చినట్లు- భారత్‌పై మాట్లాడారు. ఉక్రెయిన్ యుద్ధాన్ని న్యూదిల్లీనే చేస్తోందన్నారు. మరోవైపు ఇప్పటికే ట్రంప్ విధించిన సుంకాలు చాలావరకు చట్ట విరుద్ధమని అమెరికా ఫెడరల్ అప్పీల్స్ కోర్టు తీర్పు ఇచ్చింది. అధ్యక్షుడు ట్రంప్ తన ఆర్థిక అధికారాలను అతిక్రమించి అధికంగా టారిఫ్‌లను పెంచినట్లు- పేర్కొంది. 7-4 తేడాతో అప్పీళ్ల కోర్టు న్యాయమూర్తులు ఈ తీర్పు వెలువరించారు. ఈ క్రమంలో రూబియో ప్రకటన నష్ట నివారణ చర్యల్లో భాగంగా చేశారా అన్న కోణంలో విశ్లేషకులు భావిస్తున్నారు.

## విజినరీ లీడర్ చంద్రబాబు నాయుడు

(మొదటి పేజి తరువాయి)

ముఖ్యమంత్రిగా తొలిసారి ప్రమాణం చేసి నేటికి 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చంద్రబాబుకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. పాలనాదక్షతతో ఆయన చేపట్టిన కార్యక్రమాలు, సంస్కరణలు తెలుగు రాష్ట్రాల అభివృద్ధిని పరుగులు పెట్టించాయని ప్రశంసించారు. రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలో చంద్రబాబు ముద్ర చిరస్మరణీయ మన్నారు. పాలనలో ఎన్ని ప్రతికూలతలు ఎదురైనా వాటిని సవాళ్లుగా స్వీకరించి ముందడుగు వేశారన్నారు.

హైదరాబాద్‌ను ఐటీ రంగానికి కేరాఫ్ అడ్రస్‌గా మార్చిన ఘనత చంద్రబాబుదే. ఆయన ఐటీ-కి పెద్దపీట వేయడంతోనే తెలుగు రాష్ట్రాల్లో మారుమూల గ్రామాల నుంచి ఐటీ- ఉద్యోగులు వచ్చారు. రైతు బజార్ల ఏర్పాటు-, డ్వాక్రా సంఘాల స్థాపన, పేదలకు వెలుగు ప్రాజెక్ట్, మీసేవా కేంద్రాలు ఏర్పాటు-వంటి నూతన ఆవిష్కరణలు ఆయన ముందుచూపును తెలియచేస్తాయి. రాష్ట్ర విభజన అనంతరం క్లిష్ట సమయంలో ఆంధ్రప్రదేశ్ సీఎంగా బాధ్యతలు చేపట్టి.. రాజధాని లేని రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రణాళికాబద్ధంగా సాగారు. 2024లోనూ మరింత క్లిష్ట పరిస్థితుల్లో పాలన పగ్గాలు తీసుకున్నారు. కఠిన సవాళ్లు ముందున్నా దృఢ చిత్తంతో పాలన వ్యవస్థను ముందుకు తీసుకువెళ్తున్నారు. రాష్ట్రానికి సీఎంగా కేంద్రంతో సత్సంబంధాలు కొనసాగిస్తూ అభివృద్ధి పనులు, వివిధ ప్రాజెక్టులకు నిధులు సాధించడం చంద్రబాబు నాయకత్వ లక్షణాలు తెలియచేస్తాయి. పాలన వ్యవహారాల్లో సాంకేతికతను వినియోగిస్తూ, ప్రజలకు సత్వర సేవలు అందేలా చేస్తున్నారు. దార్శనికత కలిగిన చంద్రబాబు నిర్దేశకత్వరలో మేం ఏపీ అభివృద్ధికి నిబద్ధతతో పని చేస్తున్నామని పవన్ తెలిపారు.

---------

# అన్నమయ్య... ఇక అంతేనయ్య!: షర్మిల

అమరావతి **సెప్టెంబర్ 1 రిపబ్లిక్ న్యూస్**

అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణం విషయంలో గత వైసీపీ ప్రభుత్వం, ప్రస్తుత కూటమి ప్రభుత్వం రెండూ ఘోరంగా విఫలమయ్యాయని ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శించారు. ప్రాజెక్టు కొట్టుకుపోయి ఐదేళ్లు గడిచినా, 39 మందిని బలిగొన్న ఆ ఘోర విపత్తు బాధితుల జీవితాలు ఇంకా కన్నీళ్లలోనే మగ్గుతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. రెండు ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా అన్నమయ్య ప్రాజెక్టు 'అనాథ ప్రాజెక్టు'గా మారిపోయిందని ఆమె అన్నారు."అన్నమయ్య..ఇక అంతేనయ్య. ప్రాజెక్ట్ కొట్టుకు పోయి 5 ఏళ్లు దాటినా పునర్ నిర్మాణానికి దిక్కులేదు. 39 మందిని బలిగొన్న ఘోర విపత్తులో జరిగిన నష్టాన్ని పూడ్చే మనసు ప్రభుత్వాలకు లేదు. 5 ఊళ్లు కొట్టుకుపోతే పునరావాసానికి రూపాయి ఇచ్చింది లేదు. సర్వం కోల్పోయిన నిరాశ్రయులను నేటికి ఆదుకున్నది లేదు. గత ముఖ్యమంత్రి జగన్ గారు రూ.800 కోట్లతో మరమ్మతులు అంటూ హడావిడి చేయడం తప్ప ప్రాజెక్ట్ ను కట్టింది లేదు. పునరుద్ధరణ పేరుతో 3 ఏళ్లు గడిపారే తప్ప... తట్టెడు మట్టి వేయలేదు. బాధిత కుటుంబాలకు ఇళ్లు అందలేదు. చనిపోయిన కుటుంబాలకు ఉద్యోగాలు దక్కలేదు. ఇసుక మాఫియాతో ప్రాజెక్టుకు గండి పడితే అసెంబ్లీ వేదికగా హై లెవెల్ కమిటీలనీ, దర్యాప్తు కొనసాగిస్తామని కాలయాపన తప్ప జగన్ గారు ఉద్ధరించింది శూన్యం. అధికారంలో వచ్చిన ఏడాదిలో ప్రాజెక్ట్ కడతామని చెప్పి చంద్రబాబు గారు చేస్తుంది కూడా మోసమే. రాజంపేటకు రెండుసార్లు వచ్చిపోయారు కానీ, ప్రాజెక్ట్ పనులకు మోక్షం లేదు. రూ.340 కోట్లతో మరమ్మతులు అని చెప్పి రూపాయి కూడా ఇవ్వలేదు. డ్యామ్ నిర్మాణం కోసం సర్వేల పేరుతో బాబు గారు సైతం కాలయాపన చేస్తున్నారు. రాజంపేట వేదికగా మళ్లీ మాయమాటలు చెప్పారు తప్పిస్తే ప్రాజెక్ట్ నిర్మాణంపై దిశా - నిర్దేశం లేకపోవడం శోచనీయం.

కాంగ్రెస్ పార్టీ పక్షాన కూటమిప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. అన్నమయ్య కన్నీటి వ్యథకు శాశ్వత పరిష్కారం చూపాలి. గత 5 ఏళ్లుగా నీటి నిల్వ లేక 30 వేల ఎకరాలకు సాగునీరు పారడం లేదు. లక్షమందికి త్రాగునీరు అందడం లేదు. వెంటనే పూర్తి స్థాయి నిధులు కేటాయించి అన్నమయ్య ప్రాజెక్ట్ ను పూర్తి చేయాలని, డ్యామ్ ప్రమాదంలో సర్వం కోల్పోయిన కుటుంబాలకు హామీల మేరకు పూర్తి స్థాయి జరగాలని డిమాండ్ చేస్తున్నాం" అని షర్మిల స్పష్టం చేశారు.

## బీఆర్ఎస్ నుంచి కవిత సస్పెండ్..?


(మొదటి పేజి తరువాయి)

అయితే కవిత కామెంట్స్‌పై బీఆర్ఎస్ పార్టీ నుంచి కవితను సస్పెండ్ చేసే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. కవిత కామెంట్స్ తర్వాత ఫాంహౌస్‌లో కేసీఆర్‌తో కేటీఆర్, మధుసూదనాచారీ, వేముల ప్రశాంత్ రెడ్డి, జగదీష్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డిలతో సమావేశం సమావేశమైనట్లు సమాచారం. కవిత కామెంట్స్‌పై పార్టీ నేతలతో కేసీఆర్ చర్చిస్తోన్నట్లు తెలుస్తోంది. నేడో.. రేపో.. కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేసే అవకాశం ఉన్నట్లు బీఆర్ఎస్ వర్గాల నుంచి గుసగుసలు వినిపిస్తున్నాయి

## శాంతిపురం మండల ఎంపీపీ వసుంధర కోదండ రెడ్డి కుమారుడికి వివాహానికి హాజరు కాబోతున్న

# మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి






**శాంతిపురం రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 1 :**మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ని శాంతిపురం మండల ఎంపీపీ వసుంధర కోదండ రెడ్డి దంపతులు కలిసి 4-9-2025 వ తేది జరుగు తన కుమారుని వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి హాజరు కావాలని ఆహ్వానించారు . ఇందుకు పెద్దిరెడ్డి సానుకూలంగా స్పందించి తప్పకుండా వస్తానని తెలియజేసారు . కావున ప్రతి వైఎస్సార్సీపి కుటుంబసభ్యుడు ఇదే ఆహ్వానం గా భావించి రిసెప్షన్ కార్యక్రమానికి హాజరు కావాలని వసుంధర కోదండ రెడ్డి దంపతులు తెలియజేసారు

## స్విమ్స్ హాస్పిటల్ లో డెయాలసిస్ తో 15 రోజులనుండి

# పోరాడి మృతి చెందిన 9 ఏళ్ల బాలుడు



**కుప్పం ప్రతినిది, 01సెప్టెంబర్ (రిపబ్లిక్ న్యూస్ )**
చిత్తూరు జిల్లా, రామకుప్పం మండలం సింగసముద్రం గ్రామ నివాసి అయినా వెంకటేశ్(ట్రైల్స్) కుమారుడు వి.సంజయ్ (9 సం") రాలు స్థానిక ప్రభుత్వ పాఠశాలలో 5 వ తరగతి చదువుతున్నాడు.
గత 3 నెలలుగా ఆనారోగ్యంతో బాధ పడుతున్నాడు .ముందు వీరు జ్వరం అనుకోని స్థానికంగా ఉన్న చిన్న,చిన్న హాస్పిటల్ లో చూపిచ్చడం తో భాగా కాకపోవడం తో 20 వ తేదీన తిరుపతి స్విమ్స్ హాస్పిటల్ అత్యవసర విభాగా వైద్యులు పరీక్షించి,ఇతనికి డయాలిసిస్ అని నిర్దారించి, డయాలసిస్ ట్రీట్మెంట్ లో బాగంగా గత 15 రోజులుగా వైద్యులు పరీక్ష లు చేసిన పరిస్థితి విషమించడం నిన్న సాయంత్రం 6 గంటలు డయాలసిస్ తో పోరాడి మృతి చెందడం జరిగింది.

# ముఖ్యమంత్రిగా 30 సంవత్సరాలు పూర్తి చేసుకున్న చంద్రబాబు




**కుప్పం, రిపబ్లిక్ న్యూస్, సెప్టెంబర్ 1:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా పదవి స్వీకరించి 30 ఏళ్లు పూర్తయిన సందర్భంలో కుప్పం టిడిపి కార్యాలయంలో ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం ఆధ్వర్యంలో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ పాలక మండలి సభ్యులు శాంతారామ్, మునిసిపల్ టిడిపి అధ్యక్షులు రాజ్ కుమార్, మండల టిడిపి అధ్యక్షులు ప్రేమ్ కుమార్, ఏ ఎం సి చైర్మన్ మునిరాజు, 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్, కడ సలహా మండలి సభ్యులు సుగుణమ్మ, ఏ ఎం సి మాజీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్, మాజీ ఎంపీపీ డాక్టర్ వెంకటేష్, నాయకులు కాణిపాకం వెంకటేష్, కౌన్సిలర్ జగదీశ్, యూనిట్ ఇంచార్జి ముకేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గత మూడు దశాబ్దాలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో తీసుకెళ్లడానికి దిశానిర్దేశం చేస్తూ, రైతు, కూలీ, విద్యార్థి, మహిళ, యువత, ప్రతి వర్గం అభ్యున్నతి సాధించేలా విధానాలు అమలు చేశారని పేర్కొన్నారు. ఐటి రంగం అభివృద్ధికి, మౌలిక వసతుల విస్తరణలో ఆయన చేసిన కృషి భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. కుప్పం నియోజకవర్గానికి ఆయన ఇచ్చిన ప్రాధాన్యం, నీటిపారుదల ప్రాజెక్టులు, విద్యాసంస్థల అభివృద్ధి వంటి అనేక రంగాల్లో చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. నాయకులు మరింతగా, పార్టీ శ్రేణులు ఐక్యంగా కృషి చేసి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రాన్ని స్వర్ణ ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి, ఆనందోత్సవాలు జరుపుకున్నారు.

# పానశాల గా మారిన పాఠశాల






**చిత్తూర్ ( రిపబ్లిక్ న్యూస్) సెప్టెంబర్ : 1** నగరంలోని కాజూరు ప్రాథమిక పాఠశాల కు వెళ్లిన విద్యార్థులకు సోమవారం నాడు తమ పాఠశాల కాస్త పానశాల గా కనిపించింది. కంగు తిన్న విద్యార్థులు టీచర్లు పాఠశాల ఆవరణలో పడి ఉన్నమద్యం బాటిళ్లు తిని పడేసిన బిర్యాని ప్యాకెట్లను శుభ్రం చేసే పనిలో పడ్డారు. అసలు విషయానికి వస్తే వినాయక చవితి సందర్భంగా ఈ పాఠశాలకు ఎదురుగా వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించారుఆదివారం నాడు నిమజ్జనోత్సవం జరిగింది. ఈ నిమజ్జోనోత్సవానికి వచ్చిన జల్సారాయుళ్లు పాఠశాల వద్ద తాగి, తిని వ్యర్థాలను అక్కడ పడేసి వెళ్లారు. జల్సా రాయుళ్లపై అడ్డు అదుపు లేకపోవడంతోఇలాంటి సంఘటనలు చోటు 1 చేసుకుంటున్నాయి. ఇలాంటి వారిపై విగ్రహ ప్రతిష్టాపన కమిటీ, పోలీసులు కన్నేసి ఉంచాల్సిన అవసరం ఉంది.

# ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన ఈచర్




**( రిపబ్లిక్ న్యూస్) సెప్టెంబర్ : 1 బంగారుపాల్యం**
బంగారుపాల్యం మండలంలోని కేజీ సత్రం నుంచి హైవే పైకి వస్తున్న ద్విచక్ర వాహనాన్ని బెంగళూరు నుంచి చిత్తూరుకు వస్తున్న ఓ ఈచర్ వాహనం ఢీ కొట్టింది . ఈ ప్రమాదంలో తవణం పల్లి మండలం సరకల్లు గ్రామానికి చెందిన 60సంవత్సరాల వయసున్న %ూ%.రఘునాథరెడ్డి, 45 సంవత్సరాల వయసున్న పవనకుమారి తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను వెంటనే చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## హంద్రీ-నీవా కాలువలో పడి

# యువకుడి దుర్మరణం



**బైరెడ్డిపల్లి రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 1**
బైరెడ్డిపల్లి మండలం తావడకుప్పం గ్రామానికి చెందిన చంద్రశేఖర్ (27) ఆదివారం హంద్రీనీవా కాలువలో స్నానానికి వెళ్లి నీటి వేగానికి సుడిగుండంలో చిక్కుకుని మృతి చెందాడు. స్నేహితులతో కలసి కాలువలో స్నానం చేస్తున్నప్పుడు ఈ విషాదం చోటు చేసుకుంది. గతంలో వాలంటీర్ గా పనిచేసిన చంద్రశేఖర్ మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# రాయికల్ గ్రామాల్లో గాజుల సందడి



**రాయికల్ రురల్ సెప్టెంబర్ 01 (రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల్ జిల్లాలోని రాయికల్ మండలంలోని అన్ని గ్రామాల్లో పల్లె సంస్కృతిని ప్రతిబింబించేలా గాజుల పండుగను మహిళలు సందడిగా, ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఒకరికొకరు గాజులు వేసుకొని పసుపు కుంకుమలు అందించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం పల్లెల్లో ఉండే పాతకాలపు ఆటలతో కనువిందు చేస్తూ.. ఉల్లాసంగా, ఉత్సాహభరితంగా గడిపారు. చిన్నారుల నుంచి మొదలుకొని పెద్దల వరకు అందరూ ఈ వేడుకలో పాల్గొన్నారు.

# ప్రొసీడింగ్ కాపీలు అందజేత



**రాయికల్ రురల్ సెప్టెంబర్ 01 (రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల్ జిల్లాలోని రాయికల్ మండలంలోని రామాజీపేట రామాలయంలోని షెడ్డు నిర్మాణానికి, ఒడ్డె లింగాపూర్ గౌడ సంఘం భవనానికి ఎంపీ అరవింద్ తననిధుల నుంచి కౌ 3 లక్షలను మంజూరు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు ఆకుల మహేష్ శనివారం ప్రొసిడింగ్ కాపీలను అందజేశారు. నిధులు మంజూరు చేసిన ఎంపీకి సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు సాయిరాజ్ గౌడ్, శ్రీనివాస్, శంకర్, రమేష్, నరేందర్, నాగరాజు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వములో రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారు

### పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి



**పాణ్యం ప్రతినిధి సెప్టెంబర్ 0 1 (రిపబ్లిక్ న్యూస్)**
కూటమి ప్రభుత్వం లో రాష్ట్ర ప్రజలు సంతోషం గా ఉన్నారు అని పాణ్యం మ్మెల్యే గౌరు చరితా రెడ్డి అన్నారు. సోమవారం కర్నూల్ నగరం లో ని 28వ వార్డులో లక్ష్మీపురంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి దివ్యాంగులకు, వృద్ధులకు,వితంతువులకు పెన్షన్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... గత వైసిపి ప్రభుత్వం లో పెన్షన్ పంపిణీ లబ్ధిదారులకు చేరేది కాదని తెలిపారు ఇప్పుడు నేరుగా పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి వెళ్లి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు ఉదయం 6 గంటల నుంచి సాయంత్రంలోపు 95% పెన్షన్ పంపిణీ పూర్తవుతుందని తెలిపారు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. అనంతరం 28వ వార్డు ఇంచార్జ్ పుల్లారెడ్డి మాట్లాడుతూ... ఓటమి ప్రభుత్వం లో రాష్ట్ర అభివృద్ధి చెందుతుందన్నారు. ఇప్పటికే 28వ వార్డు లక్ష్మీపురంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు ఇప్పటికే 50 శాతం పనులు పోతాయి త్వరలో 100% అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి కల్లూరు టౌన్ ప్రెసిడెంట్ మురళీమోహన్, టిడిపి సీనియర్ నాయకులు రాధాకృష్ణ తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వినాయకా... సెలవికా

- భక్తిశ్రద్ధలతో గణేష్ నిమజ్జనం వేడుకలు
- ఉత్సాహంగా పాల్గొన్న భక్తులు
- బందోబస్తు ఏర్పాటు చేసిన మహానంది ఎస్సై రామ్మోహన్ రెడ్డి







**మహానంది, సెప్టెంబర్ 1, (రిపబ్లిక్ న్యూస్):**
మహానంది మండలంలో ఆదివారం గణేష్ నిమజ్జనం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహానంది దేవస్థానం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడితో పాటు దేవస్థానం కాలనీ, ఈశ్వర్ నగర్, పార్వతీపురం కాలనీల్లో కొలువైన గణనాథులను నిమజ్జనానికి తరలించారు. నిమజ్జనం వెంట స్థానిక కాలనీ వాసులు, యువతి, యువకులు, చిన్నా, పెద్దా తేడా లేకుండా ప్రతి ఒక్కరూ రంగులు చల్లుకుంటూ బొజ్జ గణపయ్యలకు వీడ్కోలు పలికారు. మహానంది మండల కేంద్రమైన ఎం. తిమ్మాపురం, అబ్బీపురం, పుట్టుపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు. మహానంది సమీపంలోని అయ్యన్ననగర్ గ్రామం వద్ద ఉన్న తెలుగంగ వినాయక ఘాట్ లో నిమజ్జనం వేడుకలు జరిగాయి. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా మహానంది ఎస్సై రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో పాల్గొన్న గుత్తి పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు







**గుత్తి సెప్టెంబర్ 01 (రిపబ్లిక్ న్యూస్)** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అవ్వ తాతల పెన్షన్ ను గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు గుత్తి పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ సూచనలతో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అవ్వ తాతల కు గుత్తి 18 22 12 వార్డ్ నందు ఇంటింటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేశారు గుత్తి పట్టణ అధ్యక్షుడు ఎంకే చౌదరి చికెన్ శీనా యాదవ్ కోట పవన్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఎలక్షన్ ముందు ఇచ్చిన హామీల పథకాలలో సూపర్ సిక్స్ లో బాగా మొదటిదిగా అవ్వ తాతల పెన్షన్ 3000 నుంచి 4000 పెంచడం జరిగినది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు తెలుగుదేశం పార్టీ గుత్తి పట్టణ అధ్యక్షుడు ఎంకే చౌదరి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చికెన్ శీనా యాదవ్, మోడల్ స్కూల్ చైర్మన్ పవన్ కుమార్ యాదవ్ 22వ వార్డ్ మాజీ కౌన్సిలర్ సప్లయర్ సుంకన్న యాదవ్ గుత్తి మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా వీఆర్వో సుధాకర్ రెడ్డి స్టోర్ డీలర్ ఈరన్న గౌడ్, అలాగే తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు గుత్తి పట్టణ మునిసిపల్ సచివాలయం సిబ్బంది వారితో కలిసి పెన్షన్ పంపిణీ చేయడం జరిగినది..

# 11వ క్లస్టర్ పరిధిలో కొనసాగిన పెన్షన్ పంపిణీ



**కుప్పం, రిపబ్లిక్ న్యూస్,సెప్టెంబర్ 1:**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో, రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ బాబు, ఆదేశాల మేరకు, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పి.ఎస్. మునిరత్నం, కెపిఎం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు సూచనలతో కుప్పం నియోజకవర్గ పరిధిలో పెన్షన్ పంపిణీ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1వ తేదీ ఉదయం ప్రారంభమైన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్వయంగా కెపిఎం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు పాల్గొని లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పెన్షన్లు అందజేశారు. నాయకులు మాట్లాడుతూ పేదల పట్ల చిత్తశుద్ధితో సీఎం చంద్రబాబు నాయుడు తీసుకొచ్చిన పెన్షన్ పథకం వృద్ధులు, వికలాంగులు, వితంతువులు తోడ్పడుతూ వారి జీవితాలకు అండగా నిలుస్తోందని అన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలను మరింత పారదర్శకంగా, ప్రతి ఇంటికి చేరేలా అమలు చేస్తోందని తెలిపారు. లబ్ధిదారులు తమ ఇళ్ల వద్దకే వచ్చి పెన్షన్ అందజేయడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. "ప్రభుత్వం పేదల బాటలో ఉందని ఈ కార్యక్రమమే నిరూపిస్తోంది" అని వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పెన్షన్లు పంపిణీ చేయడమే కాకుండా, ప్రజల సమస్యలు విని వాటిని పరిష్కరించే దిశగా అధికారులకు సూచనలు కూడా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ మాజీ అధ్యక్షులు సత్యేంద్ర శేఖర్, నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు బెండనకుప్పం బాబు, 11వ కో క్లస్టర్ ఇంచార్జి తిరుమగళ్, యూనిట్ ఇంచార్జీలు నభి, డీకేపల్లి మణి, ముకేష్, కో ఇంచార్జీలు వేలు, రవి, పార్టీ అధ్యక్షులు అల్లా బకాష్, సాయి, ఇర్ఫాన్, బూత్ ఇంచార్జీలు గని, మోహన్, మణి, ఎస్టీ సెల్ అధ్యక్షులు నాగభూషణం, 9వ వార్డు తెలుగు మహిళా అధ్యక్షురాలు సహనాజ్, కౌన్సిలర్ అభ్యర్థి నాగభూషణం, డీకేపల్లి మాజీ వైస్ ప్రెసిడెంట్ టి.కె. సోమశేఖర్, మాజీ ఎంపీటీసీ కృష్ణన్, నాయకులు అంజద్, అస్లాం, ఫారూఖ్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ ఎక్కిన సుజుకి షోరూం కార్మికులు




**చిత్తూర్ ( రిపబ్లిక్ న్యూస్) సెప్టెంబర్ : 1**
చిత్తూరు నగరంలో చేపట్టిన హైరోడ్ విస్తరణ సోమవారం నాడు వివాదం గా మారింది. విస్తరణలో భాగంగా కట్టమంచివద్దనున్న ద్విచక్ర వాహన షోరూంభవనాన్ని కూల్చేందుకు టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రయత్నించారు. అయితే తమకు సమయం ఇవ్వకుండా కూల్చివేత తగదని, తమకు తమ యాజమాన్యానికిమూడు నుంచి నాలుగు నెలల సమయం ఇస్తే మరో చోటు షోరూం కోసం మార్చుకుంటామని ఇక్కడ పనిచేస్తున్న సిబ్బంది కూల్చివేత కు అడ్డు తగిలారు. షో రూమ్ లో పనిచేసే 38 మంది కార్మికులు రోడ్డెక్కారు. ఉన్నపళ్లంగా భవనాన్ని కూల్చివేస్తే తాము ఉపాధి కోల్పోతా మని వాపోయారు . మున్సిపల్అధికారులు తమ వినతిని మన్నిస్తారని ఆశిస్తున్నట్లు వారు మీడియాకు వివరించారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్





**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, సెప్టెంబర్ 01 (రిపబ్లిక్ న్యూస్):** జగ్గయ్యపేట మండలం,చిల్లకల్లు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆధ్వర్యంలో, జిల్లా కలెక్టర్ లక్ష్మి శా, ఏపీ యానిమల్ హస్బండరీ స్టేట్ డైరెక్టర్ దామోదర్ నాయుడు, RDO బాలకృష్ణ కలిసి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ. మన ప్రభుత్వమే ప్రజల పక్షాన నిలబడి, ప్రతి అర్హులైన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, నిరుపేదలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్రూపంలో అండగా నిలుస్తుంది. ఈ పింఛన్ లు కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదు, పెద్దల పట్ల గౌరవం, ఆపన్నులకు తోడ్పాటు, సమాజంలో భరోసా కలిగించే ఒక సంకేతం అని అన్నారు. ప్రతి లబ్ధిదారుడి ఇంటికి వెళ్లి పెన్షన్ అందించాలన్నది ప్రభుత్వ ఉద్దేశ్యం. ప్రజలు ఇబ్బంది పడకుండా, పారదర్శకంగా, సమయానికి పింఛన్ అందేలా చర్యలు తీసుకుంటున్నాం. పేదల సంక్షేమం కోసం చేపడు తున్న కార్యక్రమాల్లో ఇది అత్యం త ప్రధానమైందని అన్నారు.ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మున్సిపల్ కమిషన ర్ తులసి కృష్ణారావు, జగ్గయ్యపేట ఎంపీడీవో నితిన్, నాయకులు సంక వెంకట్రావు, కారుపాటి డేవిడ్, ముత్తినేని అశోక్, తాళ్లూరి వెంకటేశ్వర్లు, రావూరి శ్రీనివాసరావు, నాయిని రజిని పలువురు ప్రజాప్రతినిధు లు, అధికారులు పాల్గొన్నారు.

# చంద్రబాబు తొలిసారి సీఎం అయ్యి నేటికి 30 ఏళ్లు అభివృద్ధి పథంలో మైలురాయి

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ (గొల్లపూడి) సెప్టెంబర్ 1 (రిపబ్లిక్ న్యూస్)**

ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ గొల్లపూడి కార్యాలయం లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ, "నారా చంద్రబాబు నాయుడు తొలిసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి నేటికి 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఇది తెలుగు రాష్ట్రాల చరిత్రలో ఒక గర్వకారణమైన రోజు" అని పేర్కొన్నారు. సంక్షోభాలను సమర్థంగా ఎదుర్కొన్న నాయకుడు "1995లో ముఖ్య మంత్రిగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు, 15 ఏళ్లపాటు రాష్ట్రాన్ని నడిపించారు. ఆ కాలంలో కరువులు, ఆర్థిక సమస్యలు, విద్యుత్ సంక్షోభం వంటి ఎన్నో సవాళ్లను ఎదుర్కొ ని ప్రజలకు ఆశాకిరణంలా నిలిచారు. క్రమశిక్షణతో, దూరదృష్టితో సంక్షోభాలను అధిగమించి ప్రజలకు భరోసా కల్పించారు" అని ఆయన వివరించారు. హైదరాబాద్ రూపురేఖలు మార్చిన సిఎం"హైదరాబాద్ అభివృద్ధి అంటే చంద్రబాబు పేరు తప్పనిసరిగా గుర్తు వస్తుంది. ఆయన



కలల ప్రాజెక్టులే హైటెక్ సిటీ, సైబరాబాద్, శంషాబాద్ విమానాశ్రయం, ఔటర్ రింగ్ రోడ్. ఆయన తీసుకున్న దూరదృష్టి నిర్ణయాల వల్లే హైదరాబాద్ ఒక గ్లోబల్ సిటీగా ఎదిగింది. ఐటీ రంగంలో అనేక యువతకు ఉపాధి అవకాశాలు సృష్టించబడ్డాయి" అని దేవినేని ఉమామహేశ్వరరావు గుర్తుచేశారు. నాడు హైటెక్ సిటీ %-% నేడు క్వాంటం వ్యాలీ"హైదరాబాద్ లో హైటెక్ సిటీ రూపకల్పన చేసిన చంద్రబాబు, నేడు అమరావతిలో క్వాంటం వ్యాలీ నిర్మాణానికి రూపకల్పన చేస్తున్నారు. భవిష్యత్ తరాలకు కొత్త అవకాశాలు, అధునాతన టెక్నాలజీ పరిశ్రమలకు కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దడమే ఆయన లక్ష్యం" అని అన్నారు.

పింఛన్ల పంపిణీ %-% ప్రజల పట్ల అంకితభావం "ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 63.61లక్షల మందికి పింఛన్లు పంపిణీ జరుగుతున్నా యి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే సుమారు 42వేల కోట్ల రూపాయలు పింఛన్ల రూపంలో అందించాం. ఇది ప్రజల పట్ల చంద్రబాబు చూపుతున్న అంకితభావానికి ప్రతీక" అని దేవినేని ఉమామహేశ్వరరావు వివరించారు. భవిష్యత్తు తరా లకు మార్గదర్శకుడు చివరగా ఆయన మాట్లాడుతూ,

"చంద్రబాబు కేవలం రాజకీయ నాయకుడు మాత్రమే కాదు, ఒక రాష్ట్ర నిర్మాత. అభివృద్ధి, సంక్షేమం, సాంకేతిక రంగాల్లో ఆయన వేసిన పునాది రెండు రాష్ట్రాలకు చిరస్మరణీయంగా నిలుస్తుంది. భవిష్యత్తు తరాలకు మార్గదర్శకుడిగా నిలుస్తారు" అని పేర్కొన్నారు.

## పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు ప్రతినిధి, సెప్టెంబర్1 (రిపబ్లిక్ న్యూస్)** వీరులపాడు మండలం, జమ్మవరం గ్రామంలో సోమవారం నాడు జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొని, గ్రామస్థులకు సంక్షేమ పెన్షన్లను అందజేశారు. ఈ కార్యక్రమం గ్రామంలోని అర్హులైన వృద్ధులు, వికలాంగు లు, వితంతువులు ఇతర లబ్ధిదారులకు పెన్షన్లను సకాలంలో అందించేందుకు నిర్వహించబడింది. కార్యక్రమం లో తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పేదలు నిరుపేదల సంక్షేమం కోసం అనేక పథకాల ను అమలు చేస్తోందని, పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ద్వారా సమాజంలోని ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వంఅందిస్తున్న ఈ సంక్షేమ పథకాలు లబ్ధిదారుల



జీవన ప్రమాణాల ను మెరుగుపరుస్తాయని, వారికి ఆర్థిక స్వావలంబన కల్పిస్తా యని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. సౌమ్య పెన్షన్ల పంపిణీని స్వయంగా పర్యవేక్షించి, లబ్ధిదా రులతో సంభాషించారు. వారి సమస్యలను ఆలకించి, వాటిని పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె గ్రామస్థులను ఉద్దేశించి, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అలాగే, గ్రామంలో అభివృద్ధి కార్యక్రమా లను మరింత వేగవంతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, అధికారులు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తంగిరాల సౌమ్య సమక్షంలో జరిగిన ఈ పెన్షన్ల పంపిణీ కార్యక్రమం గ్రామస్థుల్లో సంతోషాన్ని నింపింది. లబ్ధిదారులు ఎమ్మెల్యే సేవలను కొనియాడారు ప్రభుత్వ సంక్షేమ పథకాలు తమ జీవితాల్లో సానుకూల మార్పులు తెచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, సొసైటీ ప్రెసిడెంట్లు, కూటమి నేతలు, స్థానికులు పెద్ద ఎత్తున గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన సామినేని ప్రశాంత్ బాబు

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, సెప్టెంబర్1 (రిపబ్లిక్ న్యూస్)**

జగ్గయ్యపేట మండలం, తిరుమలగిరి గ్రామానికి చెందిన పోతురాజు శేషయ్య ఇటీవల మృతిచెందారు ఈ రోజు వారి స్వగృహం నందు ఏర్పాటు చేసిన వారి దశదిన కార్యక్రమం లో పాల్గొని వారి చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సాను



భూతిని తెలియజేసిన ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను తనయులు యువనాయకులు సామినేని ప్రశాంత్ బాబు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, పాటి రామారావు, జాగు జనార్ధనరావు, పోతురాజు వసంతరావు, పాటి జగ్గయ్య, పోతురాజు రంగారావు, పాటి సాంబశివరావు, పోతురాజు అంజారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటివద్దకే వెళ్ళి లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్





**అనంతపురం ప్రతినిధి, సెప్టెంబర్ 1,(రిపబ్లిక్ న్యూస్):**

రూరల్ మండలంలోని చియ్యేడు గ్రామంలో సోమవారం ఎన్టీఆర్ భరోసా పథకం కింద లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ స్వయంగా పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ లబ్ధిదారులతో మాట్లాడుతూ పలు వివరాలను ఆరా తీశారు. సచివాలయ ఉద్యోగులు ప్రతినెలా ఇంటి వద్దకే వచ్చి పెన్షన్లను పంపిణీ చేస్తున్నారా, ప్రభుత్వం ఇచ్చిన పెన్షన్ డబ్బు సరిపోతుందా, మీకు ఉపయోగపడుతోందా, ఎందుకు ఉపయోగించుకుంటున్నారు, ఇందులో పొదుపు ఏమైనా చేస్తున్నారా అంటూ పలు వివరాలు జిల్లా కలెక్టర్ అడిగారు. మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా, ప్రభుత్వం నుంచి ఏమైనా సహాయం చేయగలుగుతామా అంటూ జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీ సుజావుగా పూర్తి చేయాలని ఆదేశించారు. లబ్ధిదారుల ఇంటివద్దకే వెళ్లి పెన్షన్ ఇవ్వాలన్నారు. జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద మొత్తం 2,80,471 పెన్షన్లు ఉన్నాయని, పెన్షన్ల కోసం 123 కోట్ల 86 లక్షల రూపాయలను పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. పెన్షన్లను పూర్తి స్థాయిలో పంపిణీ చేయాలన్నారు. ప్రభుత్వం అందించిన పెన్షన్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ టి.గంగాధర్ రెడ్డి, డిఆర్డీఏ పిడి శైలజ, డిపిఓ నాగరాజు నాయుడు, జెడ్పి సీఈవో శివశంకర్, డ్వామా పీడీ సలీం బాషా, ఎంపిడిఓ దివాకర్, సచివాలయ ఉద్యోగులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## అనంతను కలిసిన స్టాండింగ్ కమిటీ సభ్యులు

### కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ ఏకగ్రీవం

### అభినందనలు తెలిపిన అనంత, నరేష్‌రెడ్డి, శైలజానాథ్



**అనంతపురం కార్పొరేషన్, సెప్టెంబర్ 1,(రిపబ్లిక్ న్యూస్):**

అనంతపురం నగర పాలక సంస్థ స్టాండింగ్ కమిటీ నూతన సభ్యులు మాజీ ఎమ్మెల్యే, వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డిని ఆయన స్వగృహంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తమకు స్టాండింగ్ కమిటీలో అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలపై గళం విప్పితూనే అనంతపురం నగర అభివృద్ధికి కృషి చేయాలని అనంత వెంకటరామిరెడ్డి వారికి సూచించారు. అనంతను కలిసిన వారిలో స్టాండింగ్ కమిటీ సభ్యులు బి.లావణ్య, ఎం.దేవి, పి.రామాంజినమ్మ, కె.జయలలిత, జి.మల్లికార్జున ఉన్నారు. కాగా అనంతపురం కార్పొరేషన్‌లో స్టాండింగ్ కమిటీలోని ఐదు స్థానాలకు గత నెలలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైంది. ఐదుగురు మాత్రమే నామినేషన్లు వేయడంతో వారంతా ఏకగ్రీవమయ్యారు. ఇదిలా ఉండగా అనంత వెంకటరామిరెడ్డి సృగృహంలో స్టాండింగ్ కమిటీ సభ్యులను వైసీపీ అనంతపురం పార్లమెంట్ పరిశీలకులు నరేష్‌రెడ్డి, మాజీ మంత్రి శైలజానాథ్ అభినందనలు తెలియజేశారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు రాబోయే తరాలకు కూడా స్ఫూర్తిదాయకం

### రెండు తెలుగు రాష్ట్రాల్లో ఆయన చేసిన అభివృద్ధి ఎప్పటికీ ఉంటుంది

### పదవి చేపట్టి నేటికి 30 ఏళ్లు పూర్తైన సందర్భంగా సంబరాలు

### మంత్రులతో కలిసి ఆర్.అండ్.బి అతిథి గృహంలో కేక్ కటింగ్

**అనంతపురం సంక్షేమం, సెప్టెంబర్ 1,(రిపబ్లిక్ న్యూస్):**

ఒక ముఖ్యమంత్రి ఎలా ఉండాలన్నది రాబోయే తరాలకు కూడా సీఎం చంద్రబాబు నాయుడు స్ఫూర్తిగా నిలుస్తారని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. సీఎం చంద్రబాబు పర్యటన నేపథ్యంలో అనంతపురం పార్లమెంట్ కి సంబంధించిన కీలక సమావేశం ఆర్.అండ్.బి అతిథి



గృహంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్ ఛార్జి మంత్రి టీజీ భరత్, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, బిసి శాఖ మంత్రి సవిత, ముఖ్యమంత్రి కార్యక్రమాల కో ఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజు, ఉమ్మడి అనంతపురం జిల్లా అబ్జర్వర్ కోవెలమూడి నాని, ఇతర ఎమ్మెల్యేలతో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి పాల్గొన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసి 30 ఏళ్లు పూర్తైన సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో మంత్రులు, ఎమ్మెల్యేలు సంబరాలు చేసుకున్నారు. కేక్ కట్ చేసి తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈసందర్భంగా దగ్గుపాటి మాట్లాడుతూ 75 ఏళ్ల వయసులో కూడా ఒక యువకుడిలా రాష్ట్రం కోసం శ్రమిస్తున్న నాయకుడు చంద్రబాబు అన్నారు. ప్రజల వద్దకే పాలన మొదలుకొని ఎన్నో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టిన ఆద్యుడు చంద్రబాబు అన్నారు. సాంకేతిక విజ్ఞానాన్ని పేదింట విద్యార్థులు అభ్యసించే విధంగా చేసిన వ్యక్తి చంద్రబాబు అన్నారు. మూడు దశాబ్దాల రాజకీయ ప్రయాణంలో ఏపీని అభివృద్ధి పథంలో నడిపించారన్నారు. సంక్షోభాలను సమర్థవంతంగా ఎదుర్కొంటూ.. ముఖ్యమంత్రిగా తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకున్నారన్నారు. ఆనాడు హైదరాబాద్ ను అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దడమే కాకుండా.. ఈరోజు అమరావతిని ప్రపంచం అబ్బురపడేలా తీర్చిదిద్దుతున్న చంద్రబాబు నాయకత్వంలో పని చేయడం తనకు ఎంతో గర్వంగా ఉందన్నారు. ఈ రోజు ఎమ్మెల్యేగా ఉన్నానంటే ఆయన చలువేనన్నారు. ఆయన నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

# ఐక్యతే వైసీపీ బలం

### అందరి సహకారంతో నగర అభిరుద్ధికి కృషి చేస్తున్నాం

### ఐదు స్టాండింగ్ కమిటీ ఎన్నికల ఏకగ్రీవం ఒక చరిత్ర

### నగర మేయర్ మహమ్మద్ వసీం

**అనంతపురం కార్పొరేషన్,సెప్టెంబర్ 1,(రిపబ్లిక్ న్యూస్):**

వైసీపీ కార్పొరేటర్ల ఐక్యతే మా బలం అని ఐదు స్టాండింగ్ కమిటీ ఎన్నికల ఏకగ్రీవమే ఇందుకు నిదర్శనమని నగర మేయర్ మహమ్మద్ వసీం పేర్కొన్నారు. నగర పాలక సంస్థ స్టాండింగ్ కమిటీ సభ్యులుగా గూడూరు మల్లికార్జున, దేవి,జయలలిత,రామాంజినమ్మ,లావణ్య లు ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో సోమవారం ఎన్నికల అధికారి ధ్రువీకరణ పత్రాలను సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య,కొగటం



విజయ భాస్కర్ రెడ్డి లతో కలసి కొత్త సభ్యులను అభినందించారు. అనంతరం విలేకరులతో మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ తమ పాలక వర్గం హయాంలో ఐదు స్టాండింగ్ కమిటీ ఎన్నికల ఏకగ్రీవం ఒక చరిత్ర అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలో అనేక స్థానిక సంస్థలలో దౌర్జన్యంగా సభ్యులను లాక్కుని చైర్మన్ పదవులతో స్టాండింగ్ కమిటీ సభ్యులను ఎంపిక చేసుకున్నారని,అదే ప్రయత్నం అనంతపురం నగర పాలక సంస్థ లో చేస్తే అనంత వెంకట రామిరెడ్డి అనుభవంతో వాటిని తిప్పికొట్టారని పేర్కొన్నారు.స్టాండింగ్ కమిటీ సభ్యులుగా ప్రతిసారి కొత్త వారికి అవకాశం కల్పించామని పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సహకారంతో మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి కృషితో తమ పాలక వర్గం సమిష్టిగా పనిచేసి నగర అభిరుద్ధికి కృషి చేశామని మేయర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కమల్ భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం.

### కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

### ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 90 ఫిర్యాదులు.

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 1)**

కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 90 ఫిర్యాదులు వచ్చాయి.

**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...**

కర్నూలు ఎమ్మార్వో ఆఫీసులో కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి కుర్వ ఓం సుంకన్న రూ. 2 లక్షలు తీసుకొని మోసం చేశాడని కర్నూలు, గీతానగర్ కు చెందిన అరుణ



ఫిర్యాదు చేశారు.

వాచ్ మెన్ లు , కూలీ పనులు చేసే వ్యక్తుల నుండి కర్నూలు కు చెందిన అప్సర్ భాషా చిట్టీల వ్యాపారం చేస్తూ రూ. 7 లక్షల 93 వేలు కట్టించుకుని మోసం చేశాడని కర్నూలు , వీకర్ సెక్షన్ కాలనీకి చెందిన లక్ష్మీదేవి, హరికృష్ణ , పద్మావతి, వరలక్ష్మీ, మహిలక్ష్మీ లు ఫిర్యాదు చేశారు.

నేను పేయింటింగ్ పని చేస్తున్నాను. కాస్ ఫౌండేషన్ పేరుతో కొంగనపాడు గ్రామంలో అటెండర్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి కర్నూలు లో ఒక వ్యక్తి రూ. 4 లక్షలు తీసుకొని మోసం చేశాడని కల్లూరు మండలం, ఉలిందకొండ గ్రామానికి చెందిన అశోక్ ఫిర్యాదు చేశారు.

సి. బెళగల్ మండల కేంద్రంలోని బాలికల హైస్కూల్ లో నా కుమారుడికి కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి జొన్న గిరికి చెందిన రాజు రూ. 2 లక్షల 50 వేలు తీసుకొని మోసం చేశాడని గుడూరు పట్టణం కు చెందిన ప్రభాకర్ ఫిర్యాదు చేశారు.

ఆస్తులు తీసుకున్నారు. కాని అన్నం పెట్టకుండా కుమారుడు, చిన్న కోడలు ఇబ్బందులకు గురి చేస్తున్నారని న్యాయం చేయాలని కర్నూలు, బాలజీ నగర్ కు చెందిన బి.సి రామలింగం ఫిర్యాదు చేశారు.

కర్నూలు, బళ్ళారి చౌరస్తాలో ఉన్న టివిఎస్ క్రెడిట్ లో రూ. 2 లక్షల హ్యాండ్ లోన్ తీసుకున్నాను. మొత్తం 36 కంతులు కట్టాను. చివరి కంతు రూ. 7 వేల 5 వందలు ఎజెంట్ వంశీకృష్ణ కి ఇచ్చినా కూడా కట్టకుండా మోసం చేశాడని కర్నూలు , గనీగల్లీకి చెందిన షబ్బీర్ ఫిర్యాదు చేశారు.

మా నాన్న కు ఇద్దరు భార్యలు. చిన్న భార్య కుమారులైన మహేష్ ,రాజు, ప్రసాద్ లు కలిసి నా ఆస్తి ని కూడా ఆక్రమించుకోవాలని, దుర్భాషలాడి నా తల్లి ప్రమీల ను దారుణంగా కొట్టారని వారి పై చర్యలు తీసుకోవాలని క్రిష్ణగిరి మండలం, పులి చెర్ల గ్రామానికి చెందిన మధు ఫిర్యాదు చేశారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ హామీ ఇచ్చారు.

ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్, సిఐ లు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:2023/87888



## పెద్దపల్లి జేడి కి వీడ్కోలు నూతన జేడీకి స్వాగతం పలికిన

### గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్.





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 1(రిపబ్లిక్ న్యూస్)**
పెద్దపల్లి జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిగా పనిచేసిన బి.శంకర్ ప్రమోషన్ లో భాగంగా ఇటీవల మేడ్చల్ జిల్లాకు బదిలీ కాగా ఆయన స్థానంలో విజయ్ భాస్కర్ ఈరోజు చార్జీ తీసుకున్న సందర్భంగా బదిలీపై వెళ్లిన డా. శంకర్ ను, నూతన బాధ్యతలు చేపట్టిన డాక్టర్ విజయభాస్కర్ ను గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షులు మేకల మల్లేశం యాదవ్, గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిలారపు పర్వతాలు యాదవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తాత రాజు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల నరసయ్య యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు బత్తిని లక్ష్మణ్ యాదవ్, పెద్దపల్లి మండల అధ్యక్షులు దాడి చంద్రమౌళి యాదవ్, ధర్మారం మండల అధ్యక్షులు, జంగ మహేందర్ యాదవ్ లు పాల్గొన్నారు

### బిజెపి కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో

## రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం






**కోరుట్ల టౌన్, సెప్టెంబర్ 01 (రిపబ్లిక్ న్యూస్)** బీహార్ ఎన్నికల సభలో భారత ప్రధాని నరేంద్ర మోడీ మాతృమూర్తిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణ చెప్పాలని భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ శాఖ అధ్యక్షులు బింగి వెంకటేష్ డిమాండ్ చేశారు. సోమవారం బిజెపి కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సుధావేణి మహేష్, పట్టణ ప్రధాన కార్యదర్శిలు ఎర్ర రాజేందర్, చెట్లపల్లి సాగర్, మాజీ కౌన్సిలర్ మాడవేణి నరేష్, సీనియర్ పోతుగంటి శ్రీనివాస్, కిసాన్ మోర్చా అధ్యక్షులు ఎల్లాల నారాయణరెడ్డి, ఖచ్చు రమేష్, జాగిలం శంకర్, మామిడి మల్లేశం, మామిడి మల్లేష్ రెడ్డి, శనిగరపు గంగరాజము, చెట్ల నడిపి మల్లయ్య, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'ఏ బుక్ ఆన్ డిజిటల్ లెర్నింగ్' పుస్తకాల పంపిణీ



**కోరుట్ల టౌన్, సెప్టెంబర్ 01 (రిపబ్లిక్ న్యూస్)** పాఠశాల స్థాయి నుంచి సాంకేతిక పరిజ్ఞానం విద్యార్థులకు అందించాలని సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం, పైజాం అకాడమీ ఆధ్వర్యంలో ఆరు నుంచి తొమ్మిది తరగతులకు 'ఏ బుక్ ఆన్ డిజిటల్ లెర్నింగ్' అనే పుస్తకాలను పంపిణీ చేస్తుంది. ఇందులో భాగంగా సోమవారం కోరుట్ల పట్టణంలోని జిల్లా పరిషత్ గర్ల్స్ హై స్కూల్ లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వడ్లకొండ గంగాధర్, ఇన్చార్జి ఉపాధ్యాయులు కృష్ణ మోహన్, రిసోర్స్ పర్సన్ లు సిహెచ్ నాగరాజు, సంతోష్ లు పాఠశాలలో ఈ పుస్తకాలను ఆవిష్కరించి విద్యార్థులకు అందజేశారు. వీటి ద్వారా విద్యార్థులందరూ కోడింగ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, డిజిటల్ థింకింగ్, డిజిటల్ సిటిజెన్షిప్ అనే అంశాలపై ఈ నాలుగు తరగతుల విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవడం కోసం ఈ పాఠ్యపుస్తకాలను రూపొందించడం జరిగిందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ ఈ పాఠ్యపుస్తకాలను ఉపయోగించుకొని విద్యార్థులు భవిష్యత్తులో వస్తున్న సాంకేతిక విప్లవాన్ని ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని సూచించారు. రిసోర్స్ పర్సన్లు విద్యార్థులకు అవసరమైన నైపుణ్యాలను అందించడంలో ఎప్పుడూ అన్నివేళలా ముందు ఉంటామని, పాఠశాలకు వచ్చినటువంటి కంప్యూటర్లను వినియోగించి విద్యార్థులను సాంకేతిక పరిజ్ఞానం వైపు తీసుకెళ్లేలా కృషి చేస్తామని తెలిపారు.

## పలు రైళ్ళను ఆపాలని వినతి



**బషీరాబాద్ సెప్టెంబర్ 01 (ప్రజా రిపబ్లిక్)**
ఎంపీ కొండవిశ్వేశ్వర్ రెడ్డిని నవంద్గి గ్రామ యువకులు సోమవారం రోజు కలిసి ఎలక్షన్ లో ఇచ్చిన వాగ్దానం మేరకు హుసేన్ సాగర్, నాన్దేడ్, రాయల సీమ ఎక్స్ ప్రెస్ రైళ్ళను ఆపాలని మరొకసారి ఎంపీ కొండవిశ్వేశ్వర్ రెడ్డికి విన్నవించారు. ఎంపీ కూడా సానుకూలంగా స్పందించాడని తెలిపారు. త్వరలో ఈ సమస్య తీరిపోతుందని అన్ని రైళ్ళను ఆపేందుకు కృషి చేస్తామని ఎంపీ తెలిపారని నవంద్గి గ్రామానికి చెందిన యువకులు తెలిపారు.ఇందులో ఎడ్ల సురేష్,మాణిక్యం, అభిషేక్ ఉన్నారు.

## టీబీ ముక్త అభియాన్ కార్యక్రమం

### రెడ్డి ఘనపూర్ గ్రామంలో టీబీ వ్యాధిపై అవగాహన
### వైద్య పరీక్షలు చేయించుకోవాలి.





**బషీరాబాద్ సెప్టెంబర్ 01 (ప్రజా రిపబ్లిక్)**బషీరాబాద్ మండల పరిధిలోని రెడ్డి ఘనాపూర్ గ్రామంలోనవల్గా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో టీబీ ముక్త అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా క్షయవ్యాధి, రక్తపోటు, హెచ్ఐవి, ధూమపానం, మధుమేహం వంటి వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ గోపాల్ మాట్లాడుతూ ఎక్స్రే పరీక్షకు 20 మందిని పంపించినట్లు తెలిపారు. 15 రోజులకు పైబడిన వారికి దగ్గు, ఆయాసం, ఛాతినొప్పి, జ్వరం, బరువు తగ్గుట వంటి లక్షణాలు ఉన్నవారు తప్పని సరిగా తెమడ పరీక్ష చేయించుకోవాలని సూచించారు. హెచ్ఐవీ ఉన్న ప్రతి ఒక్కరు తెమడ పరీక్ష చేయించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ గోపాల్,ఎంఎల్ హెచ్ పి మౌనిక, గౌరూత, అనిత, స్వప్న ఏఎన్ఎం విమల, ఆశాకార్యకర్తలు గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షానికి కూలిన ఇల్లు

### ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడి వినతి



**మల్లాపూర్ సెప్టెంబరు 2. ( రిపబ్లిక్ న్యూస్)**
మల్లాపూర్ మండల కేంద్రంలో నిన్న రాత్రి కురిసిన భారీ వర్షాలకు మల్లాపూర్ మండలంలోని నవాతే పుండరీకం ప్రహరి గోడ, అలాగే యజ్జారపు శ్రీనివాసులు ఇల్లు కూలిపోవడం జరిగింది. కావున తమకు నష్టపరిహారం చెల్లించాలని ఇరువురు ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.

### కరాటే బెల్ట్ టెస్ట్ లో ప్రతిభ చూపిన

## గ్రీన్ వుడ్ పాఠశాల విద్యార్థులు




**కోరుట్ల టౌన్, సెప్టెంబర్ 01 (రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల పట్టణములోని పవన్ అకాడమీ శోటోకాన్ ఆధ్వర్యములో నిర్వహించిన కరాటే బెల్ట్ టెస్ట్ లో కోరుట్ల గ్రీన్ వుడ్ పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. అబ్దుల్ ముజిల్ (బ్లాక్ బెల్ట్), శైమా మెహ్రీన్ (మెరూన్ బెల్ట్), బెల్ట్ టెస్ట్ లో అబ్దుల్ ముక్సిత్ (మెరూన్ బెల్ట్), బైరీ ప్రభాస్ (మెరూన్ బెల్ట్), అఫీరా ఖానం (బ్లూబెల్ట్), మహమ్మద్ అబుజార్ (బ్లూ బెల్ట్), షేక్ అమన్ (బ్లూబెల్ట్), అబ్దుల్ ఆది (ఎల్లో బెల్ట్) సాధించారు. బెల్ట్ టెస్ట్ కు ముఖ్య అతిధులుగా గ్రాండ్ మాస్టర్ శ్రీనివాస్ రచ్చ (బ్లాక్ బెల్ట్ 07 డాన్), అరుముల్ల పవన్ (బ్లాక్ బెల్ట్ 05 డాన్), మాస్టర్ ఆకాష్ (బ్లాక్ బెల్ట్ 03 డాన్) గ్రీన్ వుడ్ పాఠశాల కరస్పాండెంట్ అబ్దుల్ మోయిన్ (డిస్ట్రిక్ట్ కరాటే వైస్ ప్రెసిడెంట్) లు పాల్గొన్నారు. గ్రీన్ వుడ్ పాఠశాల ప్రిన్సిపాల్ ఉమెరియా సుల్తానా, అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులను అభినందించారు.

## ఛాయిస్ షాపింగ్ మాల్ ను ప్రారంభించిన జువ్వాడి నర్సింగరావు



**కోరుట్ల టౌన్, సెప్టెంబర్ 01 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల పట్టణంలోని డైమండ్ చౌరస్తా దగ్గర నూతనంగా ఏర్పాటు ఛాయిస్ షాపింగ్ మాల్ ను కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావుతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఛాయిస్ షాపింగ్ మాల్ నిర్వాహకులు అన్సర్ హుస్సేన్, అక్తర్ హుస్సేన్ లు జువ్వాడి బ్రదర్స్ ను శాలువాలతో సన్మానించారు. అనంతరం జువ్వాడి నర్సింగరావు ఛాయిస్ షాపింగ్ మాల్ నిర్వాహకులకు స్వీట్ లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు, ఛాయిస్ షాపింగ్ మాల్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## కోర్విచేడ్ గేట్ పైన బస్సు లు నిలపాలి

### విద్యార్థుల తో కలిసి ధర్నా చేసిన యూత్ ప్రభంజనం శ్రీనివాస్



**బషీరాబాద్ సెప్టెంబర్ 01 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**
కోర్విచేడ్ బసు స్టాప్ నందు గత కొన్ని రోజులుగా బస్సులు నిలుప కుండా వెళ్లిపోతున్నారు అని సోమవారం విద్యార్థులు, గ్రామస్థుల తో కలిసి యూత్ ప్రభంజనం పౌండేషన్ శ్రీనివాస్ ధర్నా చేశారు. బస్సులు ఆపాలని సూచించారు. ఈ కార్యక్రమం లో గ్రామ యువకులు తుల్జారామ్, శ్రీకాంత్, రాజు, భాను, పరుశురాం, ఖాజ, మున్ని, వేణు తదితరులు ఉన్నారు

## పారిశుద్ధ్య పనుల లోపంపై ప్రజావాణిలో ఫిర్యాదు

### - దోమలకు అడ్డాగా మారిన అర్నకొండ
### - తరచుగా విధులకు గైర్హా జరవుతున్న పంచాయతీ కార్యదర్శి
### - ఫిర్యాదుదారుడు పెద్ది భూమయ్య



**జగిత్యాల, సెప్టెంబర్ 01( రిపబ్లిక్ న్యూస్)**
కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం అర్నకొండ గ్రామంలో పారిశుద్ధ్య పనులు పూర్తిగా లోపభూయిష్టంగా ఉన్నాయని, గ్రామపంచాయతీ కార్యదర్శి తరచుగా విధులకు గైర్హాజరవుతుండడంతో గ్రామంలో పారిశుద్ధ్య పనులు అటకెక్కాయని అదే గ్రామానికి చెందిన పెద్ది భూమయ్య సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో ఫిర్యాదు చేశాడు. వర్షాకాల ప్రారంభం నుండి ఇంతవరకు గ్రామంలో బ్లీచింగ్ పౌడర్ వాడలేదని, దోమల మందు పిచికారి చేయించలేదని, గ్రామంలోని దారులన్నీ పిచ్చి మొక్కలు, గడ్డి పెరిగి అస్తవ్యస్తంగా దోమలకు అడ్డాగా మారాయని ఫిర్యాదుదారుడు పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మా గ్రామ ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా శానిటేషన్ చేయించి, పంచాయతీ కార్యదర్శి పై తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నాడు.

## దారేమో ఇలా..! విద్యాభ్యాసం ఎలా..?

### పాఠశాలకు వెళ్లడానికి సరైన దారి లేక విద్యార్థుల ఇక్కట్లు





**మల్లాపూర్ సెప్టెంబరు 2. ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా మల్లాపూర్ ఆదర్శ పాఠశాలకు వెళ్లాలంటే ప్రధాన రహదారి నుంచి పంట పొలాల మధ్యగా మట్టి రోడ్డులో వెళ్లాలి. వర్షాకాలం వచ్చిందంటే వర్షపు నీరు రోడ్డుపై ప్రవహించి రోడ్డు కొట్టుకుపోతుంది. దీంతో పాఠశాలకు వెళ్లాలంటే విద్యార్థులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు మాత్రం తూతూ మంత్రంగా అప్పటికప్పుడు తాత్కాలిక మరమ్మతులు చేయించి చేతులు దులుపుకుంటున్నారు. దీనికి శాశ్వత పరిష్కారం చూపాలని పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు కోరుతున్నారు.

### గ్రామ గ్రామాన రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన

## కమిటీల అవగాహన సదస్సు కార్యక్రమాలు .





**సిరికొండ 01 సెప్టెంబర్ (ప్రజా రిపబ్లి న్యూస్ ):** సిరికొండ మండలంలోని పోచంపెల్లి(కే),లక్ష్మంపూర్, ముత్యంపేట్,కన్నాపూర్, కన్నాపూర్ గూడ,రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే.గజేందర్ ఆదేశాల మేరకు గ్రామాలలో పర్యటించి ప్రతీ గ్రామపంచాయితీలలో రాజీవ్ గాంధీ పంచాయతి రాజ్ సంఘటన్ కమిటీలను ఏర్పాటు చేసి ప్రజాభిప్రాయాలకు అనుకూలంగా పనిచేసే యువతీ యువకులను ఈ కమిటీలో తీసుకోవాలని,గ్రామపెద్దలు,పటేల్, దేవరి,మహాజన్,ల సమక్షంలో చర్చించి 5 గురు మంది సభ్యులతో కూడిన కమిటీలు ఏర్పాటు చేసి ఈ కమిటీలో అన్ని కులాలకు కలుపుకొని ఉండే విధంగా, గ్రామంలో అన్ని వ్యవస్థలు అభివృద్ధి చెందేలా చూడాలని గ్రామ పెద్దలకు చెప్పడం జరిగింది. కార్యక్రమంలో,పంచాయతీ రాజ్ సంఘటన్ మాజీ జెడ్పిటిసి కుమ్ర. చంద్రకళ రఘురాం, మాజీ సర్పంచ్ పాండు, పంచాయతీరాజ్ సంఘటన్ నాయకులు కుర్మ.సదానందం,మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు.నవీన్, సిరికొండ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు షేక్. ఇమామ్, కొట్నాక్ జంగు, కడప రాజు, బోకే విలాస్, మడావి దుర్గా పాల్, మడావి.మూతిలాల్, మడావి తెలంగారావు, మెస్రం కుమార్, జాట్ కర్తార్, గోడం సారా, కుమ్ర నగేష్, మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారుద

## బాల గణేష్ మండలి యూత్ ఆధ్వర్యంలో కుంకుమ పూజ

### - కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలకు వాయనాలు ఇచ్చిన రావుల పుష్ప రవిచందర్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 01. (ప్రజా రిపబ్లిక్ న్యూస్) :**
చెన్నూరు పట్టణ కేంద్రంలోని కిష్టంపేట గ్రామం బ్యాంక్ ఏరియాలో గల బాల గణేష్ మండలి యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణపతి నవరాత్రులలో భాగంగా గణేష్ మండపంలో కుంకుమ పూజ నిర్వహించారు. కుంకుమ పూజ అంటే దేవతమూర్తుల నామాలను జపిస్తూ కుంకుమను సమర్పించడం, ముఖ్యంగా స్త్రీలకు అమ్మవారి అనుగ్రహం సిద్ధిస్తాయని నమ్మకం నవరాత్రులు వంటి ప్రత్యేక పర్వదినాలలో పూజ చేయడం వల్ల మంచి ఫలితం లభిస్తుందని, ఇది భక్తి శ్రద్ధతో ఆచరించిన వారికి అనుభవపూర్వకంగా తెలుస్తుందని, చెబుతారు. అమ్మవారి కుంకుమను సమర్పించడం ద్వారా ఆమె ప్రసన్నరాలవుతుందని, కోరిన వరాలను ప్రసాదిస్తుందని, విశ్వసిస్తారు. హిందూ సాంప్రదాయంలో కుంకుమను శుభానికి, సౌభాగ్యానికి చిహ్నంగా భావిస్తారు. కాబట్టి కుంకుమ పూజ చేయడం ద్వారా సౌభాగ్యం సిద్ధిస్తుందని, నమ్మకం నవరాత్రి పర్వదినాలలో పూజ చేయడం వల్ల మంచి ఫలితాలు లభిస్తాయి. ఈ కార్యక్రమంలో బాల గణేష్ మండలి యూత్ సభ్యులు, కాలనీ మహిళలు భక్తులు, అధిక సంఖ్యలో విచ్చేసి గణపతి సన్నిధిలో కుంకుమ పూజలో పాల్గొన్నారు.

## అకాల వర్షాలకు నీట మునిగిన పంటలకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలి నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి,నారాయణ ఖేడ్,**
**సెప్టెంబర్ 02రిపబ్లిక్ న్యూస్**
నారాయణ ఖేడ్ నియోజకవర్గం నాగల్ గిద్ద మండలం ఆదత్ పూర్, వడదామా మరియు ఎస్గి గ్రామాల రైతుల పంట పొలాలు సింగూర్ నీటిలో మున్నా కురిసిన వర్షానికి వరి, పత్తి, పెసరు, మినుము తదితర పంటలు నీట మునిగి రైతులు చాలా నష్టపోయారని వారికి పంట నష్టపరిహారం ఎకరానికి 20,000 రూపాయలు మరియు ప్రతి వర్షాకాలం సింగూర్ నీటి ద్వారా ఈ గ్రామాల రైతులు చాలా పంట నష్టపోతున్నారని దీనికి ప్రత్యామ్నాయంగా ప్రతి సంవత్సరం ఎకరాకు 10,000 రూపాయల నష్టపరిహారాన్ని ప్రభుత్వం వెంటనే రైతులకు చెల్లించాలని నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే తో పాటు పంట నష్టపోయిన రైతులు బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు ఉన్నారు.

# పొన్న గ్రామం లో కాంగ్రెస్ పార్టీ సంబరాల్లో పాల్గొన్న బోత్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే. గజేందర్.





**పొన్న 01 సెప్టెంబర్( ప్రజా రిపబ్లిక్ న్యూస్) :**
సిరికొండ మండలం పొన్న గ్రామంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సంబరాలు జరుపుకున్న కార్యక్రమంలో తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 50% రిజర్వేషన్ల పరిమితి నిబంధనను ఎత్తివేస్తూ.. బీసీ రిజ ర్వేషన్లను 42 శాతానికి పెంచేందుకు రాష్ట్ర శాసనసభ ఆదివారం ఏకగ్రీవంగా ఆమోదం తెలుపటంతో పొన్న గ్రామం ఎక్స్ రోడ్ వద్ద కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బీసీల ఆధ్వర్యంలో నిర్వహించిన సంబరాలకు బూత్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే.గజేందర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.పార్టీ శ్రేణులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి, ఒకరినొకరు స్వీట్లు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ వెనుకబడిన వర్గాలకు మంచి జరిగే సమయం ఆసన్నమైందని బీసీ లకు విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్ల అమలుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.కాంగ్రెస్ ఒక్కసారి మాట ఇస్తే వెనక్కు తగ్గదు. తెలంగాణ ఏర్పాటు చేస్తామని 2004లో సోనియాగాంధీ మాట ఇచ్చారు. దాన్ని నిలబెట్టుకున్నారు. ?బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేస్తామని భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీ మాట ఇచ్చారు. దాని అమలుకు సీఎం రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నారని తెలిపారు.బిసి రిజర్వేషన్లు అమలు చేసే ఘనత కాంగ్రెస్ పార్టీదే 10 ఏళ్ళుగా అధికారంలో ఉండి కేసీఆర్ బీసీలను అనగదొక్కారు.కేసీఆర్ చేసిన బిసి బిల్లు బిసిలకు మరణ శాసనం అయ్యింది. రేవంత్ రెడ్డి బిసి కులగణన చేసి, పకడ్బందీగా గా బిసి బిల్లు తెచ్చి బిసిలకు రాజకీయ సుస్థిర స్థానం కల్పిస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీది.ఎన్ని రాజకీయ, సాంకేతిక, న్యాయ పరమైన అడ్డంకులు వచ్చినా ఎదుర్కొని నేడు బిసిల రిజర్వేషన్ల విషయంలో అన్ని చేసిచూపించాం.మన కాంగ్రెస్ పార్టీ యొక్క చిత్తశుద్ధి, పనితనాన్ని కాంగ్రెస్ నాయకులు గ్రామాల్లో, మండలాల్లో, జిల్లాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలి.స్థానిక సంస్థల ఎన్నికలలో మనం పూర్తి స్థాయిలో విజయం సాధించాలి.20 నెలల కాంగ్రెస్ పాలనలో చేసిన ప్రజా పాలన, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, బిసి రిజర్వేషన్లు పెద్దఎత్తున గ్రామస్థాయి వరకు తీసుకువెళ్లాలని ఆయన అన్నారు. ఈ సందర్భంలో ఇచ్చోడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమరం. సత్యవతి కోటేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పుర్క. జంగు బాపు, పొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బగునూరే. మాధవ్ పటేల్,చౌహాన్.కిషన్ పటేల్, సూర్యవంశీ. సుభాష్, కాగ్నే. మారుతి, కేంద్రే. బాలాజీ, పొన్న బీసీ అధ్యక్షులు కిషన్, గజానంద్, గ్రామస్తులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యువత సేవ భావాన్ని అలవర్చుకోవాలి

### ...వినాయక మండపాల వద్ద మాజీ మంత్రి ప్రత్యేక పూజలు

### ....మాజీ మంత్రి జీవన్ రెడ్డి



**రాయికల్ పట్టణం సెప్టెంబర్ 01. ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని యువత సేవా భావాన్ని అలవర్చుకోవాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి రాయికల్ పట్టణంతోపాటు మండలంలోని ఇటిక్యాల్ యువజన, కుల సంఘాలు ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆదివారం ప్రత్యేక పూజలు చేసి మండపం నిర్వాహకులు ఏర్పాటుచేసిన అన్నదానాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడిన జీవన్ రెడ్డి "గణనాథుడి ఆశీస్సులతో ప్రతి ఇంటా సౌఖ్యం, అభివృద్ధి, శాంతి నెలకొనాలి" అని ఆకాంక్షించారు. యువజన సంఘాలు ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాల్లో ముందుండి పనిచేయడం ఎంతో అభినందనీయమని తెలిపారు. సమాజానికి ఉపయోగపడే ప్రతి కార్యక్రమంలో యువత శ్రద్ధ చూపడం అవసరమని చెప్పారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటానని నియోజకవర్గ అభివృద్ధి నిరంతరం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్,హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్, నాయకులు బాపురపు నరసయ్య, కొమ్ముల ఆదిరెడ్డి, బొడ్గం అంజిరెడ్డి, కడుకుంట్ల నరేష్, కొత్తపెల్లి గోపాల్, సామల్ల వేణు, వాసం దిలీప్, దువ్వక రాజారెడ్డి, గుండేటి ఆనందం,కాశవేణి రాజేష్, జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ బొద్దుల శివ కుమార్ , యువజన, కుల సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 108 రకాల నైవేద్యంతో గణపతికి మహా పూజ



**రాయికల్ పట్టణం సెప్టెంబర్ 01:( రిపబ్లిక్ న్యూస్)**
రాయికల్ పట్టణంలోని సంఘమిత్ర శివాజీ యూత్ ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా గణపతి దేవునికి విశేషంగా 108 రకాల నైవేద్యాలు సమర్పించారు. భక్తులంతా కలిసి హారతులు ఇచ్చి, విశేష పూజలు నిర్వహించారు .రెడ్డి కుల బాంధవులు, యూత్ సభ్యులు, భక్తులు హాజరై గణనాథుడి ఆశీర్వచనం పొందారు.

# చాకచక్యంగా చోరీ కేసును ఛేదించిన పోలీసులు

### - 24 గంటల్లోనే సీసీ కెమెరాల ఆధారంగా దొంగలను పట్టుకున్న ధర్మపురి పోలీసులు

### - పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 01( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణానికి చెందిన వ్యాపారి కోలేటి మల్లికార్జున్ ఆగస్టు 30న ఉదయం తన ఇంటికి తాళం వేసి, తన బట్టల షాప్ కు వెళ్లి వ్యాపారం చూసుకుని,తిరిగి ఆదే రోజు రాత్రి 7 గంటల సమయంలో ఇంటికి వచ్చి చూడగా, ఇంటి తలుపుల తాళం పగులగొట్టి, బీరువాలో వున్న 227.100 గ్రాముల(సుమారు 22.71 తులాలు) బంగారు ఆభరణాలను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలిచుకుపోయినారు. తన ఇంట్లో దొంగతనం జరిగిన విషయాన్ని పోలీసులకు సమాచారం అందించి, అదే రోజు ధర్మపురి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశాడు. ధర్మపురి ఎస్.ఐ, పి. ఉదయ్ కుమార్, కేసు నమోదు చేయగా, ధర్మపురి సి.ఐ ఎ. రాంనర్సింహా రెడ్డి విచారణ చేపట్టినారు. జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు, డీఎస్పీ డి.రఘుచందర్ ల సూచనలతో పోలీసులు రెండు బృందాలుగా ఏర్పడి, సీసీటీవీ ల ఆదారంగా ఫిర్యాదుదారుని ఇంట్లో దొంగతనానికి పాల్పడి, బంగారు ఆభరణాలు దోచుకెళ్ళింది ఇద్దరు మైనర్ బాలురు (సొంత అన్నతమ్ములు)గా గుర్తించి, సోమవారం ఉదయం 10.30 గంటల సమయంలో, ఆ ఇద్దరు మైనర్లను అదుపులోకి తీసుకొని, వారి నుంచి మొత్తం బరువు 227.100 గ్రాముల(సుమారు 22.71 తులాలు) వాటి ప్రస్తుత మార్కెట్ విలువ సుమారు 22-లక్షలు గల బంగారు ఆభరణాలను ఇద్దరి పంచుల సమక్షంలో స్వాదీన పరుచుకొని, ఇద్దరు మైనర్ లను జగిత్యాల జువేనీల్ జస్టిస్ బోర్డు లో హాజరు పరిచినట్లు జగిత్యాల డిఎస్పి రఘుచందర్ మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ విలువైన వస్తువులను, బంగారు ఆభరణాలను బ్యాంకు లాకర్లలో పెట్టుకోవాలని, ఇంటి పరిసర ప్రాంతంలో ప్రతి సిసి కెమెరాలను అమర్చుకొని స్వీయ భద్రతా చర్యలు పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా 24 గంటల వ్యవధిలోనే చోరీ కేసును చేదించిన జగిత్యాల డీస్పీ రఘుచందర్, ధర్మపురి సి.ఐ., ఎ. రాంనర్సింహా రెడ్డి, ఎస్.ఐ,లు., పి. ఉదయ్ కుమార్, ఎం. రవీందర్ కుమార్, కానిస్టేబుల్స్ బి.రమేష్ నాయక్, రణధీర్, ఎం.రమేష్, రామస్వామి, అరీఫ్, మహేందర్ మరియు ఇతర సిబ్బందిని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

# ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి పరిచయ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 02రిపబ్లిక్ న్యూస్**
హైదరాబాద్ పట్టణంలోని తాజ్ కృష్ణాలో ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి పరిచయం మరియు ఉపరాష్ట్రపతి ఎన్నికలలో ఇండియా కూటమి అభ్యర్థి గెలుపు కృషికై నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న లితెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తో కలిసి పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి లి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఉపరాష్ట్రపతి ఎమ్మెల్సీ అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి గారిని శాలువాతో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో వారితోపాటు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు మరియు సహచర ఎమ్మెల్యేల బృందం మరియు ఎమ్మెల్సీలు పార్లమెంట్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పరిశీలనలో అర్హత లేని వ్యక్తులను గుర్తించాలి



**చౌడేపల్లి 01 సెప్టెంబరు రిపబ్లిక్ న్యూస్**
ప్రముఖ శక్తి క్షేత్రం గంగమ్మ దేవస్థానం ధర్మకర్తల మండలి నియామకంలో అర్హత లేని వ్యక్తులను గుర్తించి ఉన్నతాధికారులకు నివేదించాలని కోరుతూ చౌడేపల్లి సింగిల్ విండో అధ్యక్షుడు హరి రాయల్ ఆధ్వర్యంలో పలువురు కూటమి నేతలు బోయకొండ ఈవో ఉప కమిషనర్ ఏకాంబరంకు వినతి పత్రం అందించారు బోయకొండ గంగమ్మ ఆలయ ధర్మకర్తల మండల సభ్యులకు ఆగస్టు 7న కూటమి ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిందన్నారు ప్రభుత్వ నియమ నిబంధనలను ప్రకారం ఎలాంటి కేసులు లేని వ్యక్తులు దేవాదాయశాఖ ఆలయాలకు సంబంధించి ఎలాంటి అక్రమాల్లో కేసులు లేని వ్యక్తులు అసాంఘిక కార్యక్రమాలలో కేసులు లేని వ్యక్తులను దరఖాస్తు చేసుకున్న వారిలో గుర్తించే ఉన్నతాధికారులకు నివేదించాలని వారు కోరారు దరఖాస్తుల పరిశీలనలో నియమ నిబంధనలకు విరుద్ధంగా అర్హతలు లేని వ్యక్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ ధర్మకర్తల మండలికి నియామకం చేపట్టరాదు అన్నారు ఈ మేరకు వారు వినతి పత్రాన్ని అందించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్తీక్ మురళీధర్, విద్యాసాగర్ నాయుడు ,రాఖీ, పని, ఈశ్వర్ ,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బోయకొండ ధర్మకర్తల మండలి దరఖాస్తులు పరిశీలన



**చౌడేపల్లి సెప్టెంబర్ 01 రిపబ్లిక్ న్యూస్**
శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ దేవస్థానం ధర్మకర్తల మండలి నియామకానికి దరఖాస్తు చేసుకున్న వ్యక్తులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు కొండపై ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం ఆధ్వర్యంలో దరఖాస్తు చేసుకున్న వారందరి రికార్డులను పరిశీలించారు బోయకొండ దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యత్వం కోసం 115 మంది దరఖాస్తు చేసుకున్నారని సోమవారం దరఖాస్తు ఫారాలను పరిశీలించినట్లు వివరించారు ఈ నివేదికను ఉన్నతాధికారులకు పంపుతున్నట్లు ఆయన వివరించారు ఈ కార్యక్రమంలో ఆలయ అధికార అర్చక సిబ్బంది దరఖాస్తు చేసుకున్న వారందరూ పాల్గొన్నారు.ద

# గుఱ్ఱపు మచ్ఛేందర్ (జీఎంఆర్ ఫౌండేషన్ ఛైర్మన్) అమెరికా వర్జీనియాలోభారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ సీనియర్ నాయకుడు,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కలిశారు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 02రిపబ్లిక్ న్యూస్**
ఆయనను ప్రజలు "గాయత్రి రవి" అని కూడా పిలుస్తారు.వద్దిరాజు రవిచంద్ర జాతీయ వెనుకబడిన వర్గాల సంఘం అధ్యక్షుడుగానే కాకుండా,గ్రానైట్ క్వారీ యజమానుల సంఘం అధ్యక్షుడుగానూ ముఖ్య పాత్ర పోషిస్తున్నారు.ఈ భేటీలో ఇద్దరూ మాట్లాడుకుని, తెలంగాణ అభివృద్ధి వెనుకబడిన వర్గాల ప్రగతి అమెరికాలోని తెలంగాణ వాసుల సమస్యలు అలాగే బిఆర్ఎస్ పార్టీని అమెరికాలో బలంగా నిలపడం గురించి విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా గుర్రపు మచందర్ మాట్లాడుతూ:"తెలంగాణ గౌరవం కోసం, వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం, కార్మికుల హక్కుల కోసంబిఆర్ఎస్ పార్టీ చేస్తున్న పోరాటం గొప్పది. ఈ ఆలోచనలను అమెరికా సహా ప్రపంచవ్యాప్తంగాఉన్న తెలంగాణ ప్రజలకు చేరవేయాలి" అని అన్నారు.అదే విధంగా వద్దిరాజు రవిచంద్ర కూడా జీఎంఆర్ ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించి,బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి తన వంతు సహకారం అందిస్తాను అని హామీ ఇచ్చారు.వర్జీనియాలో జరిగిన ఈ సమావేశం, తెలంగాణ రాజకీయాలు మరియు సామాజిక అభివృద్ధికిఒక మంచి ముందడుగుగా నిలిచింది.

# రైతులకి యూరియాను వెంటనే సరఫరా చేయాలి

### - చెన్నూరు సొసైటీ ఎదుట ధర్నాలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి మూడ్ శోభన్ డిమాండ్




**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 01. (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి కేటాయించిన కోటా ప్రకారం యూరియా, ఎరువులను వెంటనే సరఫరా చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి మూడ్ శోభన్ డిమాండ్ చేశారు. చెన్నూరు సహకార సంఘం ఎదుట తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో యూరియా కోసం ధర్నా నిర్వహించారు, పెద్దఎత్తున నినాదాలు చేశారు. అనంతరం శోభన్ మాట్లాడుతూ.. యూరియా సకాలంలో సరఫరా చేయకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా యూరియా కొరత లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వర్షాలు సకాలంలో రావడంతో జలాశయాలు, చెరువులు, కుంటల్లో నీళ్లు ఉండడంతో వరి నాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ సమయంలో రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచాలని కోరారు. అనేక జిల్లాల్లో సహకార సంఘాలు, డీలర్ షాపుల దగ్గర రైతులు బారులు తీరారని పేర్కొన్నారు. సకాలంలో ఎరువులు అందుబాటులో లేకపోతే పంటలు దిగుబడి తగ్గే అవకాశం ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కొరతను అదునుగా చూపించి అనేకమంది డీలర్లు 40 కిలోల యూరియా బస్తాకు రూ.267 వసూలు చేయాల్సి ఉండగా అదనంగా వసూలు చేస్తున్నట్టు తెలిపారు. కృత్రిమ కొరత సృష్టించి కూడా డీలర్లు రైతులను ఇబ్బంది పెడుతున్నారని పేర్కొన్నారు. వీటిపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ కోరారు. కేంద్ర ప్రభుత్వం 5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించినప్పటికీ కేవలం 3.06 లక్షల టన్నులు మాత్రమే సరఫరా చేసిందని గుర్తు చేశారు. ఇంకా రాష్ట్రానికి 1.94 లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉందనీ, వెంటనే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతానికి ఆ లోటు 2.24 లక్షల టన్నులకు పెరిగిందని పేర్కొన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించపోతే రాష్ట్రవ్యాప్త ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు బోడెంకి చందు, కృష్ణమాచారి, నాగుల మహేష్, సారంపల్లి రాజన్న, పాణెం రాజన్న, నల్లగుంట సంతోష్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 09 న చలో హైదరాబాద్

### చేయూత పెన్షన్ దారులు లక్షలాదిమంది తరలలిద : ప్రభుత్వం ఇచ్చిన హామీ వెంటనే నెరవేర్చాలి

### : రాయికల్లో పెన్షన్ దారుల సన్నాహక సదస్సు : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ.





**రాయికల్ పట్టణం. సెప్టెంబర్ 01.( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రంలో జగిత్యాల నియోజకవర్గం దివ్యాంగులు మరియు చేయూత పెన్షన్ దారుల ఆధ్వర్యంలో మహా గర్జన సమావేశం ఏర్పాటు చేశారు. ఇట్టి కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ గారు హాజరై మాట్లాడుతూ పెన్షన్ దారులకు కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెన్షన్ పెంచుతానని పెట్టి నమ్మించి నేటికీ అధికారంలోకి వచ్చి దాదాపు 20 నెలల గడుస్తున్న ఇచ్చిన హామీ పెన్షన్లు పెంచకుండా, 2024 నవంబర్లో చెప్పిన విధంగా డిసెంబర్ 29వ తేదీ నుంచి పెరిగిన పెన్షన్లు అమలు పరుస్తామని చెప్పి నేటికీ కూడా పెంచుతామన్న పెన్షన్ ని చెల్లించకుండా పెన్షన్ దారులను మోసం చేస్తున్నారని, నూతనంగా 10,00,000/- పది లక్షల పెన్షన్ అప్లికేషన్లను అమలు పరుస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఇప్పటికీ నెరవేర్చలేదు. అందువల్ల దివ్యాంగుల మరియు వయోవృద్ధుల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తానాని మాట్లాడారు ఈనెల 9న హైదరాబాదులో రాష్ట్రస్థాయి దివ్యంగుల మరియు పెన్షన్ దారుల మహా గర్జన సభకు హాజరుకావాలని చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో రాయికల్ మండల్ దివ్యంగుల అధ్యక్షులు సామల్ల ప్రసాద్, ఉపాధ్యక్షులు పసుల గంగాధర్, ప్రధాన కార్యదర్శి చెంగలి మహేష్ సభ్యులు దొంతి మురారి, లొకిని గంగారాం, రాజారాం, రాజం ,రాజేందర్, ముత్తయ్య, పద్మ, లావణ్య, స్రవంతి, గంగ నర్సు తదితరులు పాల్గొన్నారు.

## గవర్నమెంట్ బాయ్స్ హై స్కూల్ మరియు జూనియర్ కాలేజ్ ల మధ్యాహ్న భోజన ఏజెన్సీని రద్దు చేయాలి:- పి డి ఎస్ యు



**నందికొట్కూరు, సెప్టెంబర్, 01( రిపబ్లిక్ న్యూస్):** నందికొట్కూరు బాయ్స్ హై స్కూల్ జూనియర్ కాలేజీ నందు మధ్యాహ్నం భోజన ఏజెన్సీని రద్దుచేసి గవర్నమెంట్ విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో స్థానిక నందికొట్కూరు ఎమ్మార్వో శ్రీనివాసులు కు పి బి ఎస్ యు నాయకులు కి.ఆది వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం నాణ్యత లేదని ఉడికి ఉడకని అన్నం నీళ్ల చారు విద్యార్థులకు శరణమని వారన్నారు ఇదేంటి అని ప్రశ్నిస్తే మాకేం సంబంధం లేదు ఏజెన్సీ వారు ఏది ఇస్తే అదే మేము వంట చేస్తామని వారు తెలియజేశారు. ఈ విషయమై స్కూల్ హెచ్ఎం కి జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ కి ఈ విషయమై పలుమార్లు వారి దృష్టికి తీసుకుపోయిన వారు పట్టించుకోవడంలేదని తెలియజేశారు బాయ్స్ హై స్కూల్ జూనియర్ కాలేజీ నందు ఒకటిన్నర సంవత్సరం గా ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్లు రిపేర్ లో ఉన్నాయి స్కూల్ హెచ్ఎం ప్రిన్సిపల్ పట్టించుకోవడం లేదు విద్యార్థులు త్రాగునీరు కోసం ఆరుద్ర మినరల్ వాటర్ ప్లాంట్ దగ్గర డబ్బులు ఇచ్చి త్రాగునీరు తాగాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు అన్నారు. వెంటనే ఈ సమస్యలు పరిష్కరించకపోతే విద్యార్థులతో ఆందోళన నిర్వహిస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు శ్యాం నాయక్, సూరి, శివఆది, జగదీష్ జగన్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## నగరపాలకలో 'హెల్ప్ డెస్క్' ఏర్పాటు




**కర్నూలు ప్రతినిధి సెప్టెంబర్ 01( రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు నగరపాలక సంస్థ కార్యాలయానికి వచ్చే ప్రజలకు సహాయం ఉండేందుకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు నగరపాలక సంస్థ మేనేజర్ ఎన్.చిన్నరాముడు తెలిపారు. సోమవారం ఆయన హెల్ప్ డెస్క్ సిబ్బందికి సూచనలు చేశారు. కార్యాలయానికి వచ్చే ప్రజలకు మర్యాదపూర్వకంగా సమాధానం ఇవ్వాలని, వారు అడిగిన సమాచారాన్ని స్పష్టంగా తెలియజేయాలని తెలిపారు.

## అప్పులబాధ తాళలేక రైతు ఆత్మహత్య

- పంటల కోసం రూ.15 లక్షల వరకు అప్పులు
- 5 ఏళ్ళుగా దిగుబడి రాని పంటలు
- అప్పులు ఎలా తీర్చాలో ఆవేదనతో ఆత్మహత్య
- కోనేటమ్మపల్లె గ్రామంలో విషాదం





**నందికొట్కూరు, సెప్టెంబర్ 01, (రిపబ్లిక్ న్యూస్) :** నందికొట్కూరు మండల పరిధిలోని కొనేటమ్మ పల్లె గ్రామంలో అప్పుల బాధ తాళలేక కాటం సుధాకర్ అనే రైతు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన కాటం సుధాకర్ అనే వ్యక్తి 2020 నుండి దాదాపు 6 ఎకరాలు పొలాన్ని కౌలుకు తీసుకొని జీవనం కొనసాగుస్తున్నారు. గత 5 ఏళ్ళుగా పంటల సాగు కోసం బ్యాంకు, తెలిసిన బంధువులు, స్నేహితులు, గ్రామస్తుల వద్ద దాదాపు రూ.15 లక్షల మేర అప్పులు చేసినట్లు తెలిపారు. అయితే గత 5 సంవత్సరాలుగా వేసుకున్న పంటలు దిగుబడి రాక తెచ్చిన అప్పులు ప్రతి ఏడాది పెరుగుతూ వచ్చయని భార్య నీలమ్మా పేర్కొంది. అయితే ప్రతి రోజు సుధాకర్ తెచ్చిన అప్పులు ఎలా తీర్చాలని భార్యతో ఆవేదనకు గురయ్యేవారని తెలిపింది. అయితే శనివారం తెల్లవారుజామున పురుగుల మందు తాగి ఆత్మహత్య కు పాల్పడ్డాడు. భార్య ,కుమారుడు చూడగా వాంతులు చేసుకుంటుండగా కుటుంబ సభ్యులు చేసి వెంటనే 108 వాహనంలో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే సోమవారం మధ్యాహ్నం కొలుకోలేక మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు బ్రాహ్మణ కొట్కూరు పోలీసులు తెలిపారు.

## నంద్యాల రైల్వే స్టేషన్, పరిసర ప్రాంతాల రైల్వే సమస్యలు పరిష్కరించండి.

### దక్షిణ మధ్య రైల్వే గుంటూరు డివిజనల్ అధికారిణి సుధేష్ట సేన్ కు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఎంపీ లెటర్ అందజేత.



**నంద్యాల సెప్టెంబర్ 1( రిపబ్లిక్ న్యూస్) :**
నంద్యాల రైల్వే స్టేషన్, పరిసర ప్రాంతాలకు సంబంధించిన సమస్యలను అవసరమైన చర్య కోసం సోమవారం నంద్యాల రైల్వే స్టేషన్ లో జోనల్ రైల్వే యూజర్ కన్సల్టేటేవ్ కమిటీ మెంబర్ ఎ. వెంకటరంగయ్య గుంటూరు రైల్వే డి ఆర్ ఎం సుధేష్టసేన్ కు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఎంపీ లెటర్ అందజేశారు.
ఈ సందర్భంగా వెంకటరంగయ్య మాట్లాడుతూ
నంద్యాల వద్ద ప్లాట్‌ఫారమ్‌లు 4 %d% 5 నిర్మాణం చేపట్టాలని, గతంలో మంజూరు చేయబడిన ప్లాట్‌ఫారమ్‌లు 4 %d% 5, ప్రణాళిక నుండి తొలగించబడినట్లు తెలుస్తోందని, ప్రస్తుతం, నంద్యాల-కర్నూలు, నంద్యాల-రేణిగుంట రైళ్లు రెండూ ఒకే ప్లాట్‌ఫారమ్‌పై నడపబడుతున్నాయని, రెండు రైళ్లు ఒకే విధమైన ఆకృతులను కలిగి ఉండటం వలన ప్రయాణీకులకు తీవ్ర అసౌకర్యం, గందరగోళం ఏర్పడుతోందని, రైలు కార్యకలాపాలను క్రమబద్ధీకరించడానికి, ప్రయాణీకుల సజావుగా ప్రయాణించడానికి వీలుగా, నంద్యాల వద్ద జరుగుతున్న డబ్లింగ్ పనులలో భాగంగా ప్లాట్‌ఫారమ్‌లు 4 %d% 5 నిర్మాణాన్ని చేర్చాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అభ్యర్థించారన్నారు.నంద్యాల నూనెపల్లి వద్ద రోడ్డు కింద వంతెన నిర్మాణం చేయాలని, ముందుగా మంజూరు చేసినప్పటికీ, నూనెపల్లి వద్ద రోడ్ అండర్ బ్రిడ్జి నిర్మాణంలో ఎటువంటి పురోగతి లేదని, ఇది ప్రజల దీర్ఘకాల డిమాండ్‌గా కొనసాగుతోందన్నారు. ఈ ప్రాజెక్టును వీలైనంత త్వరగా వేగవంతం చేయాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరుకుంటున్నారని ఆయన తెలిపారు.
నంద్యాల రైల్వే స్టేషన్‌లో ఎస్కలేటర్ల ఏర్పాటు చేయాలని, పెరుగుతున్న ప్రయాణీకుల రద్దీ, వృద్ధుల అవసరాల దృష్ట్యా, ప్రయాణీకుల సౌకర్యవంతమైన కదలికకు నంద్యాల స్టేషన్‌లో ఎస్కలేటర్ల ఏర్పాటు చాలా అవసరం అన్నారు.

**స్థిరమైన లైన్లు, కోచింగ్ స్టేషన్‌గా మార్పిడి చేయాలని,**
నంద్యాలలో రైళ్ల పార్కింగ్ కోసం స్థిరమైన లైన్లు నిర్మించాలని, స్టేషన్‌ను కోచింగ్ స్టేషన్‌గా అప్‌గ్రేడ్ చేయాలని, ప్రస్తుతం ఉన్న వస్తువుల సంబంధిత కార్యకలాపాలను నందిపల్లికి మార్చవచ్చు, తద్వారా నంద్యాల స్టేషన్‌లో రద్దీ తగ్గుతుందని, ప్రయాణీకులకు అనుకూలంగా ఉంటుందని వెంకటరంగయ్య అన్నారు.
స్థానభ్రంశం చెందిన విక్రేతల కోసం వాణిజ్య సముదాయం నిర్మించాలని,
స్టేషన్‌లోని దుకాణాల తొలగింపు ఫలితంగా చాలా మంది చిన్న వ్యాపారులు తమ జీవనోపాధిని కోల్పోయారని, దీనిని పరిష్కరించడానికి, ఎంపీ నిధులతో ఇక్కడ ఒక వాణిజ్య సముదాయాన్ని నిర్మించేందుకు అవకాశం కల్పించాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరుకుంటున్నారని అన్నారు.
కర్నూల్ కాన్సంషన్ సెంటర్, నియర్ మారుతీ హోమ్స్, బాలాజీ నగర్, సంతోష్ నగర్, Kurnool-518006 Ph: +0 85182 22333 | Email: byreddy shabari@sansad.nic.ఇన్ అన్నారు. స్టేషన్ ప్రాంగణంలో సేవలను అందించడం ద్వారా ప్రభావితమైన విక్రేతలకు పునరావాసం కల్పించడంతోపాటు ప్రయాణీకులకు మెరుగైన సేవలందించవచ్చు అని,
నంద్యాల, పరిసర ప్రాంతాల ప్రజల విస్తృత ప్రయోజనాల దృష్ట్యా ఈ సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో చేపట్టడానికి మీరు జోక్యం చేసుకోవాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరుకుంటున్నారని వెంకటరంగయ్య ఎంపీ లెటర్ ద్వారా వివరించారు.
దీంతో గుంటూరు రైల్వే డీ ఆర్ ఎం స్పందిస్తూ నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వినతులు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటా, ఎక్స్ లెటర్ మంజూరు అయింది, నంద్యాల రైల్వే స్టేషన్ లోని ట్రాన్స్ ఫోర్ట్ ప్లాట్ ఫారంను సమీపంలోని నందిపల్లె రైల్వే స్టేషన్ ను త్వరలో మార్పు చేస్తాం, నూనెపల్లి అండర్ రైల్వే ఫాస్ రోడ్డుకు భూసమస్య ఉంది, రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వస్తే నిర్మాణం చేస్తాం, ఆధునిక రైల్వే స్టేషన్ గా నంద్యాల రైల్వే స్టేషన్ ను తీర్చిదిడదేందుకు పనులు జరుగుతున్నాయని వెంకటరంగయ్యకు హామీ ఇచ్చారు.

## కర్నూలులో పట్టపగలే వృద్ధురాలు దారుణ హత్య







**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 1)** కర్నూలు నగరంలోని సాయి వైభవ్ నగర్‌లో సోమవారం మధ్యాహ్నం దారుణ ఘటన చోటుచేసుకుంది. పట్టపగలే కాటసాని శివలీల (70) ను గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మధ్యాహ్నం 12 నుంచి 1 గంటల మధ్య వృద్ధురాలిపై దుండగులు దాడి చేశారు. తలపై బలంగా కొట్టి, ఆమె మెడలో ఉన్న బంగారు గొలుసు, చేతిలో ఉన్న బంగారు గాజులు దోచుకెళ్లారు. ఇంట్లోని వస్తువులు చిందరవందరగా పడి ఉన్నాయి.వారం రోజుల క్రితం ఇంట్లో పని చేసే పనిమనిషి పని మానేయడంతో, ఈ కోణంపై కూడా కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఘటనపై కర్నూల్ మూడవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.కూతురు ఉమామహేశ్వరి తెలిపిన వివరాల ప్రకారం రోజుల్లాగే కాలేజీకి వెళ్ళాను. మధ్యాహ్నం 12 గంటల సమయంలో పనిమనిషి ఫోన్ చేసి కొత్త పనిమనిషి వచ్చిందా అని అడిగింది. తర్వాత గంటన్నరకి నా భర్త ఫోన్ చేసి అమ్మగారు హత్యకు గురయ్యారని చెప్పాడు అని తెలిపారు.పోలీసుల సహాయంతో బాధితురాలిని కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు.ఈ ఘటనపై జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఘటనా స్థలాన్ని సందర్శించి వివరాలు సేకరించారు. దొంగతనమే కారణమా లేక వేరే కోణం ఉందా అన్న దానిపై పోలీసులు అన్ని విధాలుగా దర్యాప్తు చేస్తున్నారు. పట్టపగలే హత్య చేయడం పట్ల ఒకసారి ఉలిక్కిపడ్డారు. కుటుంబ సభ్యుల శోకసంద్రంలో మునిగారు. శివలీలకు ఒక కొడుకు ఒక కూతురు ఉన్నారు. కూతురు ఒక ప్రైవేట్ విద్యాసంస్థలో పనిచేస్తున్నరు. కుమారుడు యూఎస్ఏ లో ఉన్నారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## కర్నూల్ నగరం నడిబొడ్డులో లో బంగారు వ్యాపారి దారుణ హత్య





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 1)** కర్నూలు నగరంలో బంగారు వ్యాపారి దారుణ హత్యకు గురైన ఘటన సంచలనం రేపింది. ఎన్.ఆర్.పేటకు చెందిన ఈజర్ అహ్మద్ (42) షరాబజార్లో బంగారు నగల తయారీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు ఈజర్ అహ్మద్ కు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. . రెండు రోజుల క్రితం ఒక పంచాయతీలో అడ్డు వస్తున్నాడనే కోపంతోనే ఈ ఘటన జరిగిందని అనుమానిస్తున్నారు.సోమవారం సాయంత్రం రాధాకృష్ణ థియేటర్ సమీపంలో నమాజ్ ముగించుకుని వస్తుండగా గుర్తుతెలియని దుండగులు ఈజర్ అహ్మద్ పై కత్తులతో దాడి చేశారు. మెడపై కత్తి తో దాడి చేయగా, తప్పించుకోవడానికి ప్రయత్నించగా అతని చేయి పూర్తిగా తెగిపోయింది. రక్తపు మడుగులో కుప్పకూలిన అతడిని స్థానికులు ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధృవీకరించారు.ఘటనా స్థలాన్ని పరిశీలించిన వన్ టౌన్ సీఐ పార్థసారథి కేసు నమోదు చేసుకుని విచారణ ప్రారంభించారు. నిందితుల కోసం గాలింపు కొనసాగుతోంది. ఎక్కువగా రద్దీ ఉండే ప్రాంతంలో ఈ హత్య జరగడం తో స్థానికుల్లో తీవ్ర భయం నెలకొంది. ఓకేరోజు రెండు హత్యలు చోటుచేసుకోవడం నగరంలో కలకలం రేపింది.

## భాస్కరాపురం గ్రామంలో గ్రామసభ తీర్మానం చేసి రోడ్లు వేయాలి

: గ్రామంలో కక్ష సాధింపుకు పాల్పడుతున్న సర్పంచ్
: విష జ్వరాలతో అల్లాడుతున్న ప్రజలు
: సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. రమేష్ బాబు



**జూపాడుబంగ్లా, సెప్టెంబర్01, (రిపబ్లిక్ న్యూస్) :** భాస్కరాపురం గ్రామంలో అనేక పోరాటాల ఫలితంగా నందికొట్కూరు నియోజకవర్గ శాసనసభ్యులు గిత్త జయ సూర్య సహకారంతో భాస్కరా పురం గ్రామంలో సిసి రోడ్లు వేయడానికి రూ.50లక్షలు నిధులు కేటాయించినా గ్రామ పంచాయితీ సర్పంచ్ గ్రామసభ తీర్మానం చేయడంలో పూర్తిగా విఫలం చెంది రాజకీయ కారణాలతో ప్రజల అభివృద్ధిని వెనక్కి లాగుతున్నారని తక్షణమే గ్రామ సభ తీర్మానం చేసి సిసి రోడ్లు వేయాలని ప్రజలు అభివృద్ధి చేస్తారనే ఉద్దేశంతో ఓట్లు వేశారని అలా కాకుండా నిర్లక్ష్యం చేయడం తగదని తక్షణమే రోడ్లకు గ్రామసభ తీర్మానం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏం. రమేష్ బాబు డిమాండ్ చేశారు. సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట గ్రామస్తులు రోడ్లు వేయాలని ఆందోళన చేశారు ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. రమేష్ బాబు మాట్లాడుతూ భాస్కరపురం గ్రామంలో సిసి రోడ్లు వేయకపోవడం వల్ల ప్రజలు విష జ్వరాలు తో బాధపడుతున్నారని చిన్నపిల్లలు హాస్పిటల్ పాలవుతున్నారని వారు అన్నారు. రోడ్లు వేయాలని అనేకమార్లు సర్పంచ్ కు తెలియజేసిన స్పందించడం లేదని వారన్నారు. గ్రామ సర్పంచ్ ఇల్లు లేని చోట కూడా బి సి కాలనీల్లో రోడ్లు వేశారని దళిత కాలనీ పట్ల వివక్ష చూపుతూ దళితులను చిన్న చూపు చూడటం తగదన్నారు. సర్పంచ్ ఏమాత్రం చేతుల నుంచి నిధులు ఖర్చు పెట్టడం లేదని ఎమ్మెల్యే అడిగిన వెంటనే నిధులు విడుదల చేశాడని తీర్మానం చేయడానికి ఆటంకం ఏమని వారు ప్రశ్నించారు.. ఈ విషయంపై సర్పంచును అడుగుతే కనీసం స్పందించడం లేదన్నారు. ఎస్సీ కాలనీలో చర్చి దగ్గర రోడ్లు అగమ్య గొచ్చారంగా ఉన్నాయని విష జ్వరాలతో ప్రజలు బాధపడుతున్నారని ఎందుకు స్పందించడంలో విఫలం చెందారని వారు అన్నారు. రాజకీయాలు ఉంటే ప్రజలకు సంబంధం లేకుండా చూసుకోవాలని ప్రజల ఆరోగ్యలతో చెలగాటమడితే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. తక్షణమే రోడ్లు వేయడానికి అధికారులు ప్రజాప్రతినిధులు సిద్ధం కావాలని లేని పక్షంలోసెప్టెంబర్ 6న ఎంపీడీవో కార్యాలయం ముట్టడిస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో గ్రామస్తులు వార్డ్ మెంబర్స్ పుల్లయ్య, స్వామన్న, మద్దూర్ శ్రీనివాసులు, విరస్వామి దేవభూషణం, శివ చిన్నయ్య, రాజేష్,మద్దిలేటి,పూల రత్నం, తదితరులు పాల్గొన్నారు.

## అక్క కోసం వచ్చి అనంత లోకానికి

### - మహానందిలో విషాదం



**మహానంది, సెప్టెంబరు 1,(రిపబ్లిక్ న్యూస్):**
మహానంది లోనే ఉంటున్న తన అక్కను చూసేందుకు వచ్చిన ఓ వ్యక్తి మూర్ఛకు గురై కాలువలో పడగా ఎవరూ గుర్తించకపోవడంతో దురదృష్టవశాత్తు మృతి చెందిన సంఘటన సోమవారం మహానందిలో చోటుచేసుకుంది. బనగానపల్లె మండలం ఇల్లూరి కొత్తపేటకు చెందిన సుంకన్న(50) సోమవారం మహానంది వచ్చారు. గత కొంతకాలం నుంచి యాచనం చేస్తూ మహానందిలో జీవనం సాగిస్తున్న తన అక్క సుబ్బలక్ష్మమ్మను చూసేందుకు వచ్చాడు. అక్కతో మాట్లాడిన అనంతరం బయటికి వచ్చిన ఆయన కాలువ వద్ద కూర్చోగా మూర్ఛకు గురై కాలువలో పడ్డాడు. ఎవరూ గుర్తించకపోవడంతో దురదృష్టవశాత్తు ఊపిరాడక మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతి చెందిన సుంకన్న వదిన భూలక్ష్మి మహానంది చేరుకొని సుంకన్న మృతదేహాన్ని తీసుకెళ్లినట్లు పోలీసులు వివరించారు.

## ఫెన్సింగ్ పోటీల్లో తమ్మడపల్లె కుర్రోడి సత్తా

### - షణ్ముఖ తల్లిదండ్రులను అభినందించిన గ్రామస్తులు



**మహానంది, సెప్టెంబరు 1,(రిపబ్లిక్ న్యూస్):**
రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ క్రీడల్లో మహానంది మండలం తమ్మడపల్లెకు చెందిన పదో తరగతి విద్యార్థి డి. షణ్ముఖ సత్తా చాటాడు. తూర్పుగోదావరి జిల్లా భీమవరంలో ఆదివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి ఫెన్సింగ్‌లో బంగారు పతకం సాధించాడు. గత ఆగస్టు 26న కర్నూల్ జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాడు. సెప్టెంబర్ 8 నుంచి 13 వరకు ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. కాగా రాష్ట్ర స్థాయిలో బంగారు పతకం సాధించి జాతీయ స్థాయిలో పాల్గొనబోతున్న షణ్ముఖ తల్లిదండ్రులైన ఫోటోగ్రాఫర్ మురళీ దంపతులను గ్రామస్తులు, బంధుమిత్రులు అభినందించారు.


## మహానందిలో అడిషనల్ ఎస్పీ పూజలు.



**మహనంది, సెప్టెంబర్ 1, (రిపబ్లిక్ న్యూస్):**
మహానంది పుణ్యక్షేత్రంలో నంద్యాల అడిషనల్ ఎస్పీ ఎన్. యుగంధర్ బాబు కుటుంబ సమేతంగా సోమవారం పూజలు నిర్వహించారు. వీరికి అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకుని, అభిషేకం, కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం వేదపండితులు వేద ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

## సూపర్ సిక్స్ సూపర్ హిట్

### పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి





**శ్రీ సత్య సాయి ప్రతినిధి, సెప్టెంబర్ 1,(రిపబ్లిక్ న్యూస్):**
కూటమి ప్రభుత్వంలో అమలు చేసిన సూపర్ సిక్స్ పథకం సూపర్ హిట్ అయిందని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. అనంతరం పుట్టపర్తిలో మహిళలతో కలసి స్త్రీ శక్తి విజయోత్సవ ర్యాలీ పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి , మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి లు నిర్వహించారు.పథకాలైన స్త్రీ శక్తి పథకం కింద నియోజకవర్గ మహిళలకు రూ 84.84 కోట్ల రూపాయలను బ్యాంకు రుణాలను మంజూరు చేశారు. అదేవిధంగా ఉచిత బస్సు ప్రయాణ పథకం విజయవంతం అయిన సందర్భంగా పుట్టపర్తి డీఆర్ డిఏ వెలుగు ఆధ్వర్యంలో 900 మంది మహిళలతో కలసి పుట్టపర్తి తహసిల్దార్ కార్యాలయం నుంచి అన్న క్యాంటీన్, గణేష్ సర్కిల్ మీదుగా అబ్దుల్ కలాం షాదిమహల్ వరకు భారీ ర్యాలీ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి , మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నిర్వహించారు. అనంతరం షాదిమహల్ లో నిర్వహించిన సభలో పాల్గొని ప్రసంగించారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com